ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
మంగళవారం 3-06-2025 పేజీలు : 14



# నిరుపేదల జీవితాలలో వెలుగులు

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ

పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

పరకాల జూన్ 2 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేదలకు సొంత నివాసాలను కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు పథకాన్ని తీసుకువచ్చిందని, ఈ పథకం కింద ఎంపికైన అర్హులైన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో పరకాల నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణం లో జరుగుతున్నాయన్నారు.

మిగతా 14లో...

# అభివృద్ధిలో పరుగులు తీస్తున్న ములుగు జిల్లా

- అర్హులందరికీ సంక్షేమ ఫలాలు- మిస్ వరల్డ్ సుందరీమణులను ఆకట్టుకున్న రామప్ప శిల్పాలు
- జిల్లా అధికారులు చేస్తున్న సేవలను మరవలేము
- 12వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న మంత్రి సీతక్క

ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి): ములుగు జిల్లా అభివృద్ధి పథంలో పరుగులు తీస్తున్నదని,జిల్లాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను విజయ వంతంగా అమలు చేస్తున్న అధికారుల సేవలను ఎన్నటికీ మర్చిపోలేమని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు.రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందేవిధంగా చర్యలు తీసుకుంటున్నాం అని తెలిపారు.సోమవారం 12వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు తంగేడు మైదానం లో జరిగిన కార్యక్రమంలో మంత్రి సీతక్కతో పాటు జిల్లా కలెక్టర్ దివాకర,జిల్లా ఎస్పీ శబరీష్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, అదనపు కలెక్టర్లు మహేందర్ జీ,సంపత్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క జాతీయ జెండాను ఎగరవేసిన అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా ప్రజలనుద్దేశించి మంత్రి సీతక్క మాట్లాడుతూ.. పేదల సంక్షేమం,సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచస్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్ లక్ష్యాలను సాధించడానికి తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ పేరుతో ముందుకు సాగుతుందని,ఈ - డివిజన్ డాక్యుమెంట్ భవిష్యత్తు తెలంగాణకు భగవద్గీతగా మారి తెలంగాణ రాష్ట్ర రూపురేఖలు మార్చేస్తుందని అభిప్రాయపడ్డారు.

11 లో..




# చేపల వేటకు వెళ్లి ఇద్దరు మృతి

పరకాల జూన్ 2 (ప్రజాజ్యోతి)

నడి కూడా మండలం రాయపర్తి గ్రామానికి చెందిన కూరాకుల సురేందర్ వయస్సు 45 వీర్ల హర్షవర్ధన్ వయస్సు 15 కుల వృత్తిలో భాగంగా సోమవారం గ్రామంలోని ఊర చెరువు వద్దకు చేపల వేటకు సురేందర్ వెళ్తుండగా అదే గ్రామానికి చెందిన క్రీ" వీర్ల రాజమౌళి కుమారుడు హర్షవర్ధన్ వెళ్లడం జరిగింది కులస్తుల తో కలిసి వీరిద్దరూ చెరువులో దిగి చేపలు పడుతున్న సమయంలో ప్రమాదవశాత్తు ఇద్దరు నీటిలో మునుగుతుండగా తోటి ముదిరాజ్ కులస్తులు వారిద్దరిని కాపాడే సమయానికి ఇద్దరు మృతి చెందడం జరిగిందని నా భర్త మృతిపై ఎలాంటి అనుమానాలు లేవని మృతుడు సురేందర్ భార్య రాణి ఫిర్యాదు మేరకు పరకాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై రమేష్ తెలియజేశారు. అనంతరం పరకాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ సివిల్ ఆస్పత్రి నందు వారి మృతదేహాలను పరకాల ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సందర్శించి మృతి గల కారణాలు అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.





## క్రీడాకారిణి నాంపల్లి నవ్యశ్రీ కి సన్మానం

**వరంగల్ సిటీ, జూన్2 (ప్రజాజ్యోతి):**

నగరంలోని రంగశాయిపేటకు చెందిన ఖోఖో క్రీడాకారిణి నాంపెల్లి నవ్యశ్రీ, స్పోర్ట్స్ ఆథారిటీ అఫ్ ఇండియా(గుజరాత్) ఖోఖో అకాడమీలో శిక్షణకు ఎంపికైంది. ఈ సందర్భంగా సోమవారం రంగశాయిపేట యూత్ ఫోర్స్(ఆర్ వై ఎఫ్) ఆధ్వర్యంలో నవ్యశ్రీ తో పాటు కోచ్ గోగు నారాయణ మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారెడ్డి లను పాఠశాల ఆవరణలో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆర్ వై ఎఫ్ భాద్యులు మాట్లాడుతూ ఆమె గుజరాత్ గాంధీనగర్ లో గల ఖోఖో నేషనల్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ అకాడమీలో అంతర్జాతీయ స్థాయి నిపుణుల ఆధ్వర్యంలో శిక్షణ పొందడం మన ప్రాంతానికి గర్వకారణం అన్నారు. ఈ శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఇంకా ఎన్నో ప్రశంసలు పొందాలని కోరుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో నాంపెల్లి కుమార్ మరియు ఆర్ వై ఎఫ్ భాద్యులు పాల్గొన్నారు.




## జూన్ 3 నుండి, 13 వరకు భూభారతి పై రెవిన్యూ సదస్సులు

**-తాహశీల్దార్ నాగరాజు**

**బయ్యారం, జూన్ 2. ప్రజా జ్యోతి:**భూభారతిపై తెలంగాణ రాష్ట్రం రైతుల కోసం కొత్త చట్టాన్ని అమలుపరిచేందుకు మండలంలో నేటి నుండి 13 వరకు రెవిన్యూ సదస్సులు 17 రెవిన్యూ గ్రామ పరిధిలో నిర్వహించడం జరుగుతుందని మండల తాహశీల్దార్ నాగరాజు ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా 3వ తేదిన గురిమెళ్ళ ,వెంకటాపురం. 4న,గౌరారం ,కొమరారం. 5న,మెట్ల తిమ్మాపురం,కంబాలపల్లి. 6న,రామచంద్రపురం,లింగగిరి. 9న,జగ్గ్రావుపేట,కొత్తపేట. 10న,గంధంపల్లి ఉప్పలపాడు. 11న,ఇర్సులాలాపురం సింగారం. 12న,13న,బయ్యారం,ధర్మాపురం. 13న,కాచనపల్లి పరిధిలో ఉదయం 9 గంటల నుండి 4 గంటల వరకు సమావేశాలను నిర్వహించనున్నట్లు ఈ అవకాశాన్ని మండల రైతులు ఉపయోగించుకోవాలని వారు తెలిపారు.



## సోనియమ్మతోనే తెలంగాణరాష్ట్ర కలసాకారం

**కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీరెడ్డి**

**తొర్రూరు, జూన్ 2 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మతోనే రాష్ట్ర కల సాకారం అవుతుందని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్రెడ్డి న్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అమరవీరులకు నివాళులర్పించి, జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే అమరవీరుల ఆశయాలు నేరవేరుతాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వంలోనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు,గంజి విజయపాల్ రెడ్డి, పెదగాని సోమయ్య, చాపల బాపురెడ్డి,మేకల కుమార్, కందాడి అచ్చిరెడ్డి,కందాడి అశోక్ రెడ్డి, చెవిటి సధాకర్,మంగళపల్లి రామచంద్రయ్య,జీనుగా సురేందర్ రెడ్డి, భూసాని రాము, గుండాల నర్సయ్య,జలకం శ్రీనివాస్,బిక్షం గౌడ్,నల్లమాస సమ్మయ్య గౌడ్, నల్లపు రాజు,బుర్గుల ప్రశాంతి, రాజేష్ యాదవ్,దొంగరి రేవతి శంకర్, ముద్దసాని సురేష్, బిజ్జాల అనిల్, వెన్నెం సోమిరెడ్డి,గూడెల్లి రామచంద్రయ్య, రమేష్ నాయక్, మహేష్,హరీష్, మహేశ్వరి, రాణి, అనిత, యశోద, అమల,చిన్న కోటయ్య,అభిరామ్, పరశురాములు, గిరిధర్,రోహన్, మధు తదితరులు పాల్గొన్నారు.



## పాలకుర్తిలో రెండవ తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ

**- అమరవీరుల త్యాగ ఫలితమే ప్రత్యేక తెలంగాణ ఏర్పడింది**

**- రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**





**పాలకుర్తి జూన్ 02/ ప్రజా జ్యోతి /**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో రాష్ట్రంలో రెండవ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం ఆవిష్కరించడం జరిగినది. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగ ఫలితమే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని ఆవిర్భావ దినోత్సవం నిర్వహించుకుంటున్నామని, తెలంగాణ రాష్ట్రం సాంస్కృతికంగా, రాజకీయంగా ఎంతో గొప్పదైన చరిత్ర కలిగినదని, తెలంగాణ తల్లి విగ్రహం మన జాతియైన ఆకాంక్షలకు, మన భవిష్యత్తుకు ఒక స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. గొప్ప చరిత్ర ఉన్న ఈప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం ఈ ప్రాంత ప్రజల ఆత్మగౌరవానికి, మహిళల సంక్షేమానికి చిహ్నంగా నిలుస్తుందని, తెలంగాణ తల్లి విగ్రహం మొదటిది హైదరాబాద్ సచివాలయంలో తర్వాత రెండవ విగ్రహం పాలకుర్తిలో ఏర్పాటు చేయడం అదృష్టంగా భావిస్తున్నాను తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గం నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

**రఘునాథపల్లి, జూన్ 2 ( ప్రజాజ్యోతి):**

రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో 12వ తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ పాలకుర్తి శ్రీధర్ గారు జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ చారిత్రాత్మక ప్రాధాన్యత గురించి వివరించారు. తదనంతరం జరిగిన సమావేశంలో ఈనెల ఆరవ తేదీ నుండి జరుగు బడిబాట ప్రాముఖ్యతను ఉపాధ్యాయులకు వివరించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంచడం జరిగింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కందగట్ల గణేష్, కట్ట రాజు, పార్వతి, సౌజన్య ప్రియ, రుద్రమదేవి, విజయ, శశి కుమారి, షహనా సుల్తానా, వసంత మాధురి, పీఈటి రాజయ్య, బాలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సోమేశ్వర స్వామికి భక్తుడు బంగారు నాగాభరణం బహుకరణ

**ఈవో సల్వాది మోహన్ బాబు**

**పాలకుర్తి జూన్ 02/ ప్రజా జ్యోతి/**

మండల కేంద్రంలోని స్వయంభు శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామికి భక్తుడు బంగారు నాగాభరణం బహుకరించినట్లు సోమవారం ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు తెలిపారు. శ్రీ సోమేశ్వర స్వామిని దర్శించు కొని 24 లక్షల విలువైన 449 గ్రాముల బంగారు నాగా భరణం ఉంటుందని, స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ మహా మండపంలో ఈవో సల్వాది మోహన్ బాబుకు అందజేశారు భక్తులకి అర్చకులుస్వామివారి శేష వస్త్రాలతో సత్కరించారు.



## జేఈఈ అడ్వాన్స్ లో ఆరుగురు సైనిక్ స్కూల్ విద్యార్థుల ఉత్తీర్ణత

**ఖానాపురం జూన్ 2 (ప్రజా జ్యోతి):**

అశోక్‌నగర్‌సైనిక్ స్కూల్ విద్యార్థులు,ప్రతిష్టాత్మక ఐఐటీలలో ప్రవేశం కొరకు నిర్వహించే జేఈఈ అడ్వాన్స్ పరీక్షల్లో తమ ఆరుగురు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ గట్ల సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆరుగురిలో ఎం. సత్తిరాం 1221, బి. కార్తీక్ 1802 ర్యాంకులు సాధించి నేరుగా ఐఐటీలలో సీట్లు పొందే అర్హత సాధించారని తెలిపారు. అదేవిధంగా బి.బాలకృష్ణ 07, ఎస్. మహేష్ 679, కే. విష్ణు 930, డి. రాజ్ కుమార్ 2012 ప్రిపరేటరీ ర్యాంకులు సాధించి ఐఐటీలలో ఐదు సంవత్సరాల కోర్సులలో ప్రవేశం పొందే అర్హత సాధించినట్లు తెలిపారు. అద్భుత ఫలితాలుసాధించిన విద్యార్థులను, అందుకు కృషిచేసిన అధ్యాపక బృందాన్ని గిరిజన గురుకులాల సెక్రటరీ శ్రీమతి సీతాలక్ష్మి, అడిషనల్ సెక్రటరీ మాధవి లత,డిప్యూటీ సెక్రటరీ డిఎస్ వెంకన్న ,ఓ ఎస్ డి స్పెషల్ స్కూల్స్ నటరాజన్ ఇతర ఉన్నతాధికారులు విద్యార్థులను అభినందించారు.



# ప్లాటినం జూబ్లీ హై స్కూల్ లో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

**వరంగల్ సిటీ, జూన్ 2 (ప్రజాజ్యోతి):** నగరంలోని అబ్బని కుంటలో గల ప్లాటినం జూబ్లీ హై స్కూల్లో (అగ ఖాన్ ఎడ్యుకేషన్ సర్వీస్ ఇండియా సంస్థ) తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుక ను సోమవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ జగదీష్ పేచె జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. జాతీయ గీతాన్ని ఉపాధ్యాయులు ప్రిన్సిపల్ ,వైస్ ప్రిన్సిపాల్ ఆలపించారు. అనంతరం రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. పాఠశాల ప్రిన్సిపల్ జగదీష్ పెచే మాట్లాడుతూ 1969 సం. నుంచి అనేక మంది పోరాటాలు, త్యాగాల వల్లనే మనకు స్వరాష్ట్రం సిద్ధించిందని అన్నారు. తెలుగు ఉపాధ్యాయిని సంధ్య తెలంగాణ ఉద్యమంలో నాయకులు, కవులు, కళాకారులు, ఉద్యోగస్తులు, సకల జనులు ఏ విధంగా పోరాటం సల్పినారు తెలంగాణ ఏవిధంగా సాధించినారో తెలియజేసినారు. మన నీళ్లు, నిధులను, ఉద్యోగాలను ఆంధ్ర వాళ్ళు ఏ విధంగా దోచుకున్నారో వివరించారు. హిందీ ఉపాధ్యాయుడు యాసిన్ మాట్లాడుతూ ఎందరో మహనీయుల



పోరాట ఫలితంగా తెలంగాణ ఆవిర్భవించిందని, తెలంగాణను మనం సక్రమంగా వినియోగించి దాని అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. అనంతరం స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ ఉపాధ్యాయ బృందం, అడ్మిన్, ఆఫీస్ బృందం, అటెండర్లు ఆయమ్మలు పాల్గొన్నారు.

# గోల్బోడుక తండా జీపీ నూతన భవనంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**– గ్రామపంచాయతీ నూతన భవనంలో సేవలు ప్రారంభం**

**- స్పెషల్ ఆఫీసర్ కిన్నెర యాకయ్య**

**నర్సింహులపేట జూన్ 2 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నరసింహులపేట మండలం గోల్ బోడ్కా తండా లో సోమవారం ఘనంగా నిర్వహించారు. గోల్ బోడ్కా తండా గ్రామపంచాయతీ నూతన కార్యాలయం దన్ సింగ్ తండా శివారులో గ్రామ స్పెషల్ ఆఫీసర్ స్థానిక ఎంపీడీవో కిన్నెర యాకయ్య తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి జెండా ఆవిష్కరించారు. అనంతరం నూతన గ్రామపంచాయతీ భవనంలో సేవలు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి నుండి నూతన గ్రామపంచాయతీ భవనంలో ప్రజలకు అందుబాటులో పంచాయతీ కార్యదర్శి వుంటూ ప్రభుత్వ సేవలు అందిస్తారని ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి భాష పంగు



వెంకన్న, గోల్ బోడ్కా తండ మాజీ సర్పంచ్ బాదావత్ సరోజా – కిషన్ నాయక్, బాదావత్ వెంకన్న, ఆశా వర్కర్ రసూల్ బి, లూనావత్ సురేష్, కోటేష్, భూక్య వీరన్న తదితరులతోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తెలంగాణ ఇచ్చిన తల్లిగా సోనియమ్మకి పాలాభిషేకం చేసిన మండల కాంగ్రెస్ శ్రేణులు.**

**చెన్నారావుపేట జూన్ 02(ప్రజా జ్యోతి):** చెన్నారవు పేట మండల కేంద్రం కాంగ్రెస్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ జాతీయ జెండా ఆవిష్కరణ చేసారు.అనంతరం తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ చిత్ర పటానికి పాలాభిషేకం చేసారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గోపాల్ నాయక్ మాట్లాడుతూ 60 ఏండ్ల కల సాకారం చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని సిద్దించిన ఘనత ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వానిదని తల్లి సోనియాగాంధీ గారిదని అన్నారు..తెలంగాణ రాష్ట్రంలో అమర వీరుల పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలను అమలు చేస్తూ పేద ప్రజలకు అండగా ఉందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి





నాయకత్వం లో నియోజకవర్గ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ళు ఇప్పటికే పలు గ్రామాల్లో మొదలైనవని అలాగే యువతకు రాజీవ్ యువ వికాస పథకాన్ని విడతల వారిగా అమలు చేస్తున్నారని ఆయన అన్నారు.ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు పట్టాలు అందించారు.. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మండలానికి 500 ఇల్లు కేటాయించారని 4 విడతల్లో ఇల్లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు..పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్నికల్లో సన్న బియ్యాన్ని హామీ ఇవ్వకున్న పేదలకు ఉచితంగా సన్నబియ్యం ఇవ్వాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇస్తున్నారని అన్నారు..ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్ల పెల్లి నర్సయ్య గౌడ్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి మాజీ ఎంపీపీ వీరా రెడ్డి కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మధు సుధన్ రెడ్డి నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దేన రమేష్ తప్పేట రమేష్ మాజీ సర్పంచ్ భద్రు నాయక్ మాజీ సర్పంచ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూటి పావని రమేష్ భాస్కర్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు అమీరొద్దీన్ మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పద్మ మాజీ ఎంపీటీసీ జిల్లా కార్యదర్శి రమ బాయ్ మైబు సింగ్ రాథోడ్ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భాస్కర్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రూపిక శ్రావణ్ కుమార్ ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధులు మండల నాయకులు గ్రామ కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు కాంగ్రెస్ కార్యకర్తలు ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

**కొడకండ్ల రూరల్, జూన్ 2 (ప్రజా జ్యోతి):** తెలంగాణ వ్యాప్తంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి .అవతరణ దినోత్సవం సందర్భంగా మండలంలోని బోడోని కుంట తండా గ్రామ పంచాయతీ లో గ్రామ కార్యదర్శి రవి కుమార్ ,ప్రాథమిక పాఠశాలల్లో స్కూల్ టీచర్ సంధ్యా , అంగన్వాడి టీచర్ బానోత్ విమల లు జాతీయ జెండాను ఎగురవేశారు. అంతకుముందు తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ విమల, ఆశ వర్కర్ విమల, ఉపాధి హామీ సీనియర్ మేట్ నీమా ,పిల్లలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 11 వ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్

**మహబూబాబాద్ ప్రతినిధి జూన్ 2 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రం అవతరణ దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలోని అమరవీరుల స్తూపానికి నివాళులర్పించి, కలెక్టరేట్లో జాతీయ జెండా ఆవిష్కరించినప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి,



వేడుకల్లో పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, డీఎఫ్ఓ విశాల్, జిల్లా అధికారులు, పుర ప్రముఖులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంధ్ర ప్రభ విలేకరిని పరామర్శించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్.



**చెన్నారావుపేట జూన్2 ప్రజా జ్యోతి:** ఆంధ్ర ప్రభ విలేకరి ముత్యం రాజు ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ పరామర్శించారు..అక్కల్ చెడ గ్రామానికి చెందిన చెన్నారావుపేట మండల ఆంధ్ర ప్రభ విలేకరిగా సేవలందిస్తున్నాడు ఇటీవల గుండె పోటుకు గురై హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు పులిశెరు రాజేందర్ మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్ మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్ బోనగిరి సారయ్య బాధవత్ వీరు బాధవత్ పెద్ద వీరు ముత్యం భద్రయ్య బాధవత్ బాలు నాయక్ పూల్ సింగ్ ఆకుల అశోక్ బోనగిరి నర్సయ్య తేజవత్ భద్రు ఒంటరి అశోక్ కరెడ్ల శివ షేక్ ఫయాజ్ బాధవత్ సురేష్ ఇస్లావత్ సేవియ నాయక్ లావుడ్యా నవీన్ పడిదం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ మేళా

### జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న

మహబూబాబాద్ ప్రతినిధి జూన్.2 (ప్రజా జ్యోతి): సోమవారం జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ, ఆయిల్ ఫెడ్ ఆద్వర్యంలో నేరడ, తట్టుపల్లి, ఆలేరు, వీరాపురం తదితర గ్రామాలలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ మేళా నిర్వహించి, ఆయిల్ పామ్ మొక్కలు ప్లాంటేషన్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యానవన అధికారి జీనుగు మరియన్న మాట్లాడుతూ బోర్ల క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలని , మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు ప్రత్యామ్నాయ పంటల సాగు చేయాలని, గడప గడపకు ఆయిల్ పామ్ సాగు పెరిగిన పామాయిల్ గెలల ధరలు ఒక టన్ను పామాయిల్ గెలల ధర రూ. 21,000/- ఒక ఎకరానికి పామాయిల్ గెలల దిగుబడి పది టన్నులు ఒక ఎకరానికి లక్షకు పైగా ఆదాయమని నెలనెలా స్థిరమైన ఆదాయం ఆయిల్ పామ్ తోనే సాధ్యమని వరి నుండి పంట మార్పిడి చేసి ఆయిల్ పామ్ సాగు చేయాలని ప్రతి రైతుకు విజ్ఞప్తి చేశారు.ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయలను సాగు చేసుకోవాలి. కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేస్లలో నారు పెంపకం,



ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో అభ్యుదయ ఆయిల్ పామ్ రైతులు సత్యపాల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, సీతారాం రెడ్డి, సత్యనారాయణ పలువురు మరియు అధికారులు జీనుగు మరియన్న జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి, ఉద్యాన అధికారులు శాంతి ప్రియ, శాంతి ప్రియ దర్శిని, మానస, బిందు సేద్య ఇంజనీర్ డి. రాజ కిశోర్, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ అధికారులు నాగరాజు, అఖిల్, పునీత్ బిందు సేద్య జిల్లా ప్రతినిధులు అశోక్, శంకర్, కారంత్, తదితరులు రైతులు పాల్గొన్నారు.

# టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సూచనలు డిఎంహెచ్ఓ చేసిన రవి రాథోడ్

మహబూబాబాద్ ప్రతినిధి జూన్ 2 (ప్రజా జ్యోతి): క్షయ వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులను వాడినట్లయితే పూర్తిగా క్షయ వ్యాధినయమవుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ అన్నారు.సోమవారం మహబూబాబాద్ పట్టణంలోని స్థానిక సబ్ జైలు లో నిర్వహించిన ఇంటెన్సిఫైడ్ టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జిల్లాను క్షయ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్క పౌరుడు స్వచ్ఛంద సంస్థలు, అధికారులు పాటుపడాలని పేర్కొన్నారు. క్షయ లక్షణాలైనా ఆకలి మందగించడం బరువు తగ్గడం సాయంత్రం పూట జ్వరం రావడం ఛాతిలో నొప్పి రావడం లాంటి లక్షణాలు ఉన్నవారు స్థానిక ఆరోగ్య కేంద్రంలో తేమడ పరీక్ష చేయించుకుని క్షయ వ్యాధి ఉందా లేదా అని నిర్ధారణ చేసుకొని ఒకవేళ క్షయ వ్యాధి ఉన్నట్లయితే ఆరు నెలల పాటు పూర్తిగా మందులను వాడినట్లయితే ఆ వ్యాధిగ్రస్తుడు పూర్తిగా కోలుకుంటారని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా నిశ్చయ పోషణ యోజన కింద క్షయవ్యాధిగ్రస్తునిగా గుర్తించినట్లయితే వారికి నెలకు ?1000 చొప్పున పోషణ నిమిత్తము అందిస్తున్నామని, దాతలు, స్వచ్ఛంద సంస్థల సహకారం తో న్యూట్రిషన్ కిట్ లను కూడా అందిస్తున్నామని, మందులు కూడా పూర్తిగా ఉచితమని వ్యాధిగ్రస్తులకు వారి ఇంటి వద్దనే మందులను అందజేస్తామని ఆయన తెలిపారు. ప్రోగ్రాం అధికారి




డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ టీబీ వ్యాధిని ఎలిమినేట్ చేయటంలో భాగంగా ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ జైలు ఇన్చార్జి సూపరిండెంట్ బిక్షపతి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్, డాక్టర్ మౌనిక, డాక్టర్ నర్మదా, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, టీబీ ప్రోగ్రాం మేనేజర్ నీలిమ శ్వేత, అశోక్, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీధర్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కంఠమహేశ్వర స్వామి ఉత్సవాలలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి



రఘునాథపల్లి, జూన్ 02 (ప్రజాజ్యోతి): అధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం రఘునాథపల్లి మండలంలోని అశ్వరావుపల్లిలో గౌడ కులస్తుల ఆద్వర్యంలో జరిగిన శ్రీ కంఠమహేశ్వరస్వామి ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ కంఠమహేశ్వరస్వామి, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు, దీవెనలు గ్రామస్తులందరిపై ఉండాలని,, గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్రెడ్డి, మాజీ ఎంపీపీ దాసరి అనిత, కోళ్ల రవి గౌడ్, గౌడ సంఘం నాయకులు కుర్ర పాపయ్య, పరుశరాములు, నామాల బుచ్చయ్య, కుర్ర రాజు, రాగుల కొమురయ్య. చెరుకు శంకరయ్య సాయిలు రావుల అంజనేయులు, భీమగోని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రఘునాథపల్లి, జూన్ 2( ప్రజాజ్యోతి ): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు సోమవారం రఘునాథపల్లి మండల



వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్దా తహశీల్దార్ ఏండీ మోసిన్ ముస్తభా, ఎంపీడీఓ కార్యాలయం వద్ద స్పెషల్ ఆఫీసర్, స్థానిక సర్కిల్ కార్యాలయం వద్దా సిఐ శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ స్టేషన్ వద్దా ఎస్ఐ సరేష్ యాదవ్. రైతు వేదిక వద్దా ఏఈఓ కళ్యాణి, మండల కేంద్రంలో బస్టాండ్ ' వద్దా బీఆర్ఎస్. ఇందిరా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు జాతీయ జెండాలను ఏగురవేశారు. గ్రామపంచాయితీల వద్ద పంచాయితీ కార్యదర్శిలు, స్పెషల్ ఆఫీసర్లు జాతీయ జెండాను ఏగురవేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

చెన్నారావుపేట జూన్2( ప్రజా జ్యోతి): బీఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశానుసారం మాజీ శాసనసభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండును



ఎగరవేశారు.బీఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జి బాల్నే వెంకన్న ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ బాల్నే వెంకన్న మాట్లాడుతూ.నీళ్లు,నిధులు, నియామకాలన్న స్ఫూర్తితో గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేసిందని,అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన సాగించారని,ప్రతి ఊరిలో హనుమాన్ ఆలయం ఉన్నట్లే ప్రతి ఇంటికీ కేసీఆర్ పథకాలు అందాయి అని గుర్తు చేశారు.అతి పిన్న వయస్సున్న రాష్ట్రం గత కెసిఆర్ ప్రభుత్వంలో దేశంలో అద్భుతాలు సాధించి మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని, దీనంతటికీ కేసీఆర్ సుపరిపాలనే కారణమని అన్నారు.గత కెసిఆర్ ప్రభుత్వం పదేళ్లలో అద్భుత ప్రగతి సాధించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పత్తి నాయక్. నూతన సొసైటీ చైర్మన్ చింతకంది వంశీ.మండల యూత్ ఇంచార్జ్ కంది కృష్ణ చైతన్య.మండల నాయకులు తుటి శ్రీను.మాజీ సర్పంచ్లు కుండే మల్లయ్య.అనుముల కుమారస్వామి.మండల మాజీ కో ఆప్షన్ మెంబర్ గఫర్,కుసుమా నరేందర్. కందకట్ల సాంబయ్య,కొండవీటి ప్రదీప్ కుమార్.సొసైటీ డైరెక్టర్లు మహేందర్ రెడ్డి,భానోత్ హరినాయక్ ,విజయరామ రాజు.నామిడ్ల సురేష్.మూడు రమేష్. సాధు నర్సింగరావు,మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్,కందికొండ విజయ్.ములుక సాంబయ్య కవి,బుర్ర సుదర్శన్.గుర్రం రవి.దేవ్ సింగ్.భూక్య శ్రీను.బోడ రవి నాయక్.మంద చిన్ను.రమేష్.జంగిలి కిరణ్ సతీష్,ముఖ్య నాయకులు.మాజీ ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,మాజీసర్పంచ్లు,మాజీ ఉపసర్పంచ్,మాజీ వార్డ్మెంబర్లు,గ్రామపార్టీఅధ్యక్షులు,గ్రామకమిటీ నాయకులు,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు,

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

మహాముత్తారం,జూన్ 2. ప్రజాజ్యోతి:తెలంగాణ రాష్ట్ర అవతరణ



దినోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి.తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో శ్రీనివాస్ ఎంపీడీఓ కార్యాలయం ముత్తారం గ్రామ పంచాయితీ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు జెండా ఆవిష్కరణ చేశారు.ముత్తారం గ్రామ పంచాయితీ కార్యాలయంలో జాతీయ జెండా సరిగా ఏర్పాటు చేయలేకపోవడంతో ఎగరవేయడంలో ఐదు నిమిషాల పాటు ఇబ్బంది పడ్డారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్ రావు అయా కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సమగ్రాభివృద్ధే ప్రభుత్వ సంకల్పం

**- తెలంగాణ రైజింగ్ - 2047 లక్ష్యాలకు అధిక ప్రాధాన్యత**

**- ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

**- అంగరంగవైభవంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు**



**జనగామ జిల్లా ప్రతినిధి జూన్ 02 (ప్రజాజ్యోతి) :**
తెలంగాణ సమగ్రాభివృద్ధే ప్రభుత్వ సంకల్పమని ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్ నితిన్, ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి, గ్రంథాలయ ఛైర్మన్ మారుజోడు రాంబాబులతో కలిసి ముఖ్య అతిథిగా ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొని, ముందుగా అమరవీరుల స్థూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రధానంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 12వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జిల్లా ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం జిల్లా ప్రగతిపై సందేశాన్నిచ్చారు. తెలంగాణ రైజింగ్ – 2047 విజన్ లో పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచ స్థాయి ఇన్ఫ్రా అభివృద్ధి, పారదర్శక సుపరిపాలన వంటి కీలక అంశాలే లక్ష్యంగా అధిక ప్రాధాన్యతతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ. 500కే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, ఇందిరమ్మ ఇళ్లు, మహిళల పెట్రోల్ బంకుల నిర్వహణ, మహిళా శక్తి క్యాంటీన్ లతో మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందిస్తోందని తెలిపారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రైతు రుణమాఫీని చేపట్టి, రైతులకు భరోసా కల్పించామన్నారు. సన్నబియ్యం పంపిణీతో నిరుపేదలు ఆత్మగౌరవంతో జీవించేందుకు అండగా నిలుస్తోందని వెల్లడించారు. అనంతరం వివిధ పాఠశాలల విద్యార్థులు చేసిన సంప్రదాయ నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. తెలంగాణ రాష్ట్ర సాధన గేయాలకు కేజీబీవీ విద్యార్థులు చేసిన నర్తనలు వీక్షకులను అలరించాయి. అనంతరం ఈ వేడుకల సందర్భంగా మే 31వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు జిల్లా స్థాయిలో నిర్వహించిన క్రీడలు, ఆటల పోటీల్లో మహిళల విభాగం (షాట్ పుట్)లో ఎం. తిరుమల, (మ్యూజికల్ ఛైర్)లో రమ్య, (లెమన్ అండ్ స్పూన్)లో శ్రీదేవి, (టగ్ ఆఫ్ వార్)లో సరళ %ఢ% బృందం గెలుపొందారు. పురుషుల విభాగం (షాట్ పుట్)లో బి. నాగరాజు, (బ్యాడ్మింటన్)లో బి. సాయి కుమార్ %ఢ% బి. కరుణాకర్, (టగ్ ఆఫ్ వార్)లో పోలీసు శాఖ, (క్రికెట్)లో పోలీసు శాఖ గెలిచారు. వీరందరికీ మెడల్స్ తో పాటు కప్పులను అందజేయడం జరిగింది. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద (30) మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఉత్తర్వుల పత్రాలను అందజేశారు. సీఎం కప్ – 2024లో భాగంగా నిర్వహించిన పోటీల్లో రాష్ట్రస్థాయికి వెళ్లి అక్కడ చక్కటి ప్రతిభ కనబరిచి, గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడళ్లను సాధించిన క్రీడాకారులకు ముఖ్య అతిథి చేతుల మీదుగా బహుకరించారు. అనంతరం వ్యవసాయ శాఖకు సంబంధించి పలువురు రైతులకు విత్తనాల సంచులను అందజేశారు. అదే విధంగా జిల్లాలో గల (707) స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజ్ కింద రూ. 60 కోట్ల 90 లక్షల చెక్కును మహిళలకు అందించారు. అనంతరం పలు శాఖల వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ లను సందర్శించి, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమ వివరాలను అడిగి తెలుసుకొని, వారిని ఎంతగానో అభినందించారు. జిల్లాకు నూతనంగా కేటాయించిన అగ్నిమాపక యంత్రాన్ని ముఖ్య అతిథి ఆరంభించి, తానే స్వయంగా బండిని నడిపించారు. తదనంతరం జిల్లా చరిత్రపై ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గోపీరామ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు, తహసీల్దార్లు, ప్రజలు, విద్యార్థులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**చిట్యాల ( ప్రజా జ్యోతి ) జూన్ 2ః**
కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండా ను ఎగురవేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ.ఈ దేశానికి స్వాతంత్రం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర విభజన బిల్లును పెట్టి ఆమోదింపచేసి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది తల్లి సోనియా గాంధీ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలు అందియాలని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తూ ప్రజాపాలనను అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం అప్పుల్లో కూరుకపోయిన ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ ఎన్నో మన్ననలు పొందుతుందన్నారు . గతంలో టిఆర్ఎస్ పార్టీ ఎస్సీ ,ఎస్టీ బీసీల అందర్నీ ఎలాంటి సంక్షేమ పథకాల అందించక అనేక ఇబ్బందులకు గురిచేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య ,కామిడి రత్నాకర్ రెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షులు బుర్ర



లక్ష్మణ్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ,జిల్లా ఉపాధ్యక్షులు తడక కుమార్ నాయకులు పాలెపు రాంబాబు , ఏరుకొండ గణపతి ,చిలుముల రాజమౌళి ,మెరుగు సంపత్ ,మటిక రవీందర్, బుర్ర మల్లేష్ ,కుమారస్వామి ముద్దేన నాగరాజు ,శివరామకృష్ణ సరిగమల సది ,తిరుపతి ,శృంగారపు రంగాచారి ,కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి, శరత్ ,ఆకుల ఆదిరెడ్డి, గుర్రపు అశోక్ శనిగర మొగిలి ,కోరి మైసయ్య ,గుర్రపు నరసయ్య ,ఆరెపల్లి నరసింహ రాములు ,మహిళా మండల నాయకురాలు సుమలత తదితరులు పాల్గొన్నారు.

# సీకేఎం కళాశాలలో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం

**వరంగల్ సిటీ, జూన్2 (ప్రజాజ్యోతి):**



నగరంలోని దేశాయిపేటలో గల చందా కాంతయ్య మెమోరియల్ (సికెఎం) కళాశాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ ధర్మారెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది అమరవీరుల త్యాగఫలం, విద్యార్థుల పోరాటం, ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర, వివిధ రకాల కార్మిక కర్షక సంఘాల పోరాటాల ఫలితంగా మన తెలంగాణ ప్రజలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని అన్నారు. ఎన్ సి సి పదవ బెటాలియన్, వరంగల్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రామదురై ఆదేశాల మేరకు ఎన్సిసి ఆధ్వర్యంలో కళాశాలలో యోగ మరియు మొక్కలు నాటే కార్యక్రమాన్ని కళాశాల ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ యోగా అనేది మన ప్రధాని చెప్పినట్లు భూమి కోసం మొక్క, ఆరోగ్యం కోసం యోగా అనే నినాదంతో ప్రతి ఒక్కరూ యోగాను తమ దినచర్యలో చేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ అనిల్, కెప్టెన్ డాక్టర్ పి సతీష్ కుమార్, డాక్టర్ ఆయేషా, సూపరిండెంట్ శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, పాష, రామరాజు, రాజు, సురేష్ తదితర నాన్ టీచింగ్ సిబ్బంది , గెస్ట్ ఫ్యాకల్టీ మరియు ఎన్సిసి విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# నేటి నుండి రెవెన్యూ సదస్సు లు తాసిల్దార్ రవీందర్

**ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**లింగాల గణపురం, జూన్, 2 (ప్రజాజ్యోతి):–** మండలంలోని



తాసిల్దార్ కార్యాలయం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన తాసిల్దార్ రవీందర్ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూభారతి రైతుల యొక్క భూ సమస్యల పరిష్కారం కై మండలంలోని గ్రామాలలో 13 రోజులు నిర్ణీత తేదీలలో సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. 3వ తేదీన నాగారం, జీడికల్, 4న నేలపోగుల, చీటూరు, 5న గుమ్మడవెల్లి, సిరిపురం 6న కొత్తపెల్లి, వనపర్తి 9న కుందారం, 10న వడిచెర్ల, 11న నెల్లుట్ల, 12 కళ్లెం, 13న లింగాల గణపురం గ్రామాలలో రెవెన్యూ సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి ఉదయం 9:30 నుండి సాయంత్రం 4 గంటల వరకు అందుబాటులో ఉంటారని రైతులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలియజేశారు.

# రంగశాయిపేటలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

**వరంగల్ సిటీ, జూన్ 2 (ప్రజాజ్యోతి):**నగరంలోని 42వ డివిజన్ పరిధి



రంగశాయిపేటలో స్థానిక కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్ ఎలుగు సాంబేశం ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక నెహ్రూ బొడ్రాయి సెంటర్ లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కొండా దంపతుల ఆదేశానుసారం డివిజన్లో ఇట్టి కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణ సాధనకోసం ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ , మాజీ కార్పొరేటర్ బొలుగోడ్డు సారయ్య, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, పిఎసిఎస్ ఛైర్మన్ కేడల జనార్ధన్, మహిళా నాయకురాలు మంతెన సునీత, బోలుగొడ్డు అనిల్, ఆవునూరి కుమార్, విలసగరం శ్రీనివాస్, మైనారిటీ నాయకులు బషీర్, నగేష్, ప్రవీణ్, ఇటికల అశోక్, సాంబయ్య, పాలకుర్తి సుమన్ తదితర నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేపీ నూతన మండల కమిటీ ఎన్నిక





**టేకుమట్ల జూన్ 02 ప్రజాజ్యోతి న్యూస్:** బీజేపీ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా రాష్ట్ర పార్టీ,రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి ,జిల్లా అధ్యక్షుడు ఏడునూతల నిషిధర్ రెడ్డి,ఆదేశాల మేరకు టేకుమట్ల మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజు గౌడ్ మండల నూతన కమిటీ నియామకం చేశారు. బిజెవి మండ ప్రధానకార్యదర్శులుగాబండారి సమ్మయ్య,గాజుల అజయ్,ఉపాధ్యక్షులుగా తక్కళ్లపల్లి రామారావు,సంద ప్రభాకర్,దేశిని రాజమల్లు,దుస్స భాగ్య, ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు విజయాలు ప్రధాని మోదీ నాయకత్వాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో,ప్రజా సమస్యల పై పోరాడటంలో మరింత చురుకుగా పనిచేస్తామని పేర్కొన్నారు.మా ఎన్నికకు సహకరించిన నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తిరెడ్డికి, జిల్లా అధ్యక్షులు నిశిధర్ రెడ్డికి, మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజుగౌడ్ కు, వివిధ గ్రామాల బూతు అధ్యక్షులకు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు మాట్లాడుతూ వచ్చే నాలుగేళ్లలో మండలంలో పార్టీ ఎదుగుదలకు అందరి సహకారం కావాలని పార్టీని రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా నిలపడమే లక్ష్యంగా మనమందరం కలిసి పనిచేద్దామనీ అన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం



**చిట్యాల( ప్రజా జ్యోతి ) జూన్ 2:**
మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సాధించుకొని 11 వ సంవత్సరం ముగించుకొని 12వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ సీనియర్ నాయకులు చెక్క నరసయ్య జాతీయ జెండా ఎగరవేసారు. అనంతరం మండలాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నో ఆకాంక్షలతోనే ఏర్పరచుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు తెలంగాణలోని నాలుగు కోట్ల ప్రజల కోరిక నెరవేర్చుకోవడానికి చిన్న పెద్ద తేడా అని లేకుండా తెలంగాణ ఉద్యమం కోసం ఎన్నో ఉద్యమాలు చేసి ఉద్యోగులు రైతులు అని తేడా లేకుండా యువతీ యువకులు అందరూ పాల్గొని తెలంగాణ సాధన కోసం ఎంతోమంది అమరులై సాధించుకున్న తెలంగాణలో మన నిధులు మన నియమకాలు మన ఉద్యోగాలు అనే నినాదంతోని తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఏకతాటిపై నిలబడి ప్రత్యేక తెలంగాణను సాధించుకోవడం జరిగిందని ఈ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం భారతీయ జనతా పార్టీ కృషి ఎనలేనిదని మొదటి నుండి ప్రత్యేక తెలంగాణకు కట్టుబడి మద్దతుగా నిలిచి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోనే క్రీ. శే. మాజీ కేంద్ర మంత్రివర్యులు తెలంగాణ తల్లి సూక్ష్మ స్వరాజ్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో కృషి చేశారని పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ యువతి యువకులు ఎవరు కూడా బలిదానాలు చేసుకోవద్దు భారతీయ జనతా పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కట్టుబడి ఉన్నదని చెప్పిన తెలంగాణ తల్లి మాట నిలబెట్టుకుని మన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు ముందుండి మద్దతు తెలిపిన భారతీయ జనతా పార్టీకి మనమందరం రుణపడి ఉన్నామని అన్నారు.అనంతరం భారతీయ జనతా పార్టీ చిట్యాల మండలాధ్యక్షుడుగా రెండోసారి ఎన్నికైన సందర్భంగా కార్యకర్తలు బుర్ర వెంకటేష్ గౌడ్ కు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చెక్క నరసయ్య గజనాల రవీందర్ గుండ సురేష్ సాధసదానందం కుమార్ శ్యామల వెంకటేశ్వర్లు శ్రీహరి సారంగపాణి మైదం శ్రీకాంత్ కింసారపు ప్రభాకర్ వల్లాల ప్రవీణ్ రాయిని శ్రీనివాస్ సదానందం చింతల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులను విరమించుకోవాలి

**డి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు నెల్లుట్ల భాస్కర్**



**కొత్తగూడ జూన్ 2 ప్రజాజ్యోతి:**
కొత్తగూడ మండల కేంద్రంలో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల కమిటీ సమావేశం చాట్ల పొట్టయ్య అధ్యక్షతన ఎం పి యూ పి ఎస్ కొత్తగూడ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు నెల్లుట్ల.భాస్కర్ గారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సర్దుబాటుకు సంబంధించి జిల్లా కలెక్టర్లకు అధికారమిస్తూ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ విడుదల చేసిన ఉత్తర్వులను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తూనే,మరోవైపు పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్య కుదింపుకు ఉత్తర్వులు జారీ చేయడమేమిటని ప్రశ్నించారు. వేసవి కాలమంతా ఉపాధ్యాయులకు,అధికారులకు శిక్షణ మరియు బడిబాట పేరుమీద అనేక కార్యక్రమాలు చేపడుతూనే మరొకవైపు పిల్లలు తక్కువగా ఉన్నారన్న ఉద్దేశంతో టీచర్లను వేరే పాఠశాలలకు సర్దుబాటు చేయడం ద్వారా ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలపై తీవ్రమైనప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు, ఒక తరగతి గది ఉండాలని చాలా కాలంగా ఉపాధ్యాయ సంఘాలు, విద్యావేత్తలు, మేధావులు డిమాండ్ చేస్తున్నప్పటికీ, అందుకు భిన్నంగా విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులను నియమించడం సరికాదని అన్నారు. సంఖ్యతో నిమిత్తం లేకుండా ప్రతి ప్రాథమిక పాఠశాలకు కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా, పదిమంది విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుడు అదేవిధంగా 60 మంది విద్యార్థుల వరకు ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉండాలనడం పూర్తిగా అశాస్త్రీయం అసంబద్ధం అన్నారు. ఒకటి నుంచి 5వ తరగతులకు 18 సబ్జెక్టులు, 60 మంది విద్యార్థులు ఉంటే ఇద్దరు ఉపాధ్యాయులు ఏ విధంగా విద్యా బోధన సరైన రీతిలో చేయగలుగుతారని ప్రశ్నించారు.ఈ చర్యలన్నీ ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రైవేటుకు అప్పగించే విధానాలే తప్ప మరొకటి కాదాన్నారు. అదే ప్రైవేటు పాఠశాలల్లో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు, ఒక తరగతి గది ఉండటం వల్ల విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు వైపు మొగ్గు చూపించడం జరుగుతున్నదన్నారు. కావున ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థుల సంఖ్య ఆధారంగా కాకుండా తరగతి ఒక ఉపాధ్యాయుడు, ప్రతి తరగతికి ఒక గది ఉండేలాగా చూస్తూ వీటికి విరుద్ధంగా విడుదల చేసినటువంటి ఉత్తర్వులను వెంటనే విరమించుకోవాలని లేకపోతే ఉద్యమ కార్యక్రమం చేపడతామని తెలియజేయడం జరిగింది. విద్యాహక్కు చట్టం ప్రకారం విద్యార్థుల ఉపాధ్యాయుల నిష్పత్తి 1:30 అనేది కేవలం ఉన్నత పాఠశాలకే పరిమితం చేయాలని,ప్రాథమిక పాఠశాలకు ఈ నియమం వర్తింపజేస్తే ప్రాథమిక విద్య పూర్తిగా నిర్వీర్యం అవుతుందన్నారు.ఉన్నత పాఠశాలలో కూడా సెక్షన్ ల వారిగా ఉపాధ్యాయుల సంఖ్య నిర్ణయించాలని,భాషా ఉపాధ్యాయులను కూడా విద్యార్థుల సంఖ్య ఆధారంగా కాకుండా సెక్షన్ ల ప్రకారం చూడాలన్నారు. ఈ చర్యలతో పాటుగా అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టాలని, అన్ని ప్రభుత్వ పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చి,విద్యారంగానికి బడ్జెట్ పెంచి అవసరమైన మేరకు ఉపాధ్యాయుల నియామకం,మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వాసం .ప్రభాకర్ మండల ప్రధాన కార్యదర్శి జిల్లా కౌన్సిలర్లు ఎల్ రమేష్, డి.సరస్వతి మరియు మండల ఉపాధ్యక్షులు డి సుధాకర్, జుమ్యాలాల్, అజ్మీర కోటి వాసం .ప్రమీల మండల కార్యదర్శులు నేనుఎన్.సుమన్ ,వెంకన్న ,, ఎండి. పాషా మియా, ఎం .సూరయ్య, ఎన్ కృష్ణమోహన్ మరియు బి.సరియా తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

**- ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు**



**వెంకటాపురం,జూన్ 02 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఎక్సైజ్,పోలీస్ అధికారులు మండల వ్యాప్తంగా ఎన్ని దాడులు నిర్వహించి ఎంత మందిపై కేసులు నమోదు చేసినా అక్రమ సంపాదనకు అలవాటు పడ్డ వ్యక్తులు గుడుంబా తయారు చేయడం మాత్రం ఆపడం లేదు.ప్రజల ప్రాణాలతో చెలగాటాలాడుతూ ప్రభుత్వం నిషేధించిన గుడుంబాను రోజు వందల లీటర్ల తయారు చేస్తూ విక్రయిస్తున్నారు.గుడుంబా మహమ్మారి వల్ల ప్రతి సంవత్సరం వందల మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని,వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ప్రభుత్వ అధికారులు ఎన్ని రకాలుగా హెచ్చరించినా ప్రయోజనం ఉండడం లేదు.సోమవారం నూగురు గ్రామ శివారులో గుడుంబా స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు.వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.నూగురు గ్రామ శివారులో ప్రభుత్వ నిషేధిత గుడుంబా(నాటుసారా)కాస్తున్నారని గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు గుడుంబా తయారీ స్థావరాలపై దాడులు నిర్వహించడం జరిగిందని,ఇందులో 2000 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి,55 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.మండల వ్యాప్తంగా గుడుంబా తయారుచేసినా,లేదా విక్రయించిన కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.గ్రామాలలో గుడుంబా తయారు చేసే విషయం ఎవరికి తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రొబేషనరీ ఎస్సైలు తిరుపతి రెడ్డి,అవినాష్,సివిల్,సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొనడం జరిగిందని తెలిపారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**చిన్నగూడూర్ జూన్ 2 (ప్రజా జ్యోతి):** చిన్నగూడూర్ మండల కేంద్రంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తెం రమేష్ ఆధ్వర్యంలో సోమవారంరోజున తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా మండల మహిళ కాంగ్రెసు పార్టీ అధ్యక్షురాలు జంపాల శోభరాణి తెలంగాణ తల్లికి తెలంగాణ అమరవీరుల కు నివాళులు అర్పించి అనంతరం జాతీయ పతకం ఎగురవేయడం జరిగింది , ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ హాజరయ్యారు, ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తెం రమేష్ మాట్లాడుతూనిజాం నిరంకుశాన్ని ఎదిరించేందుకురజాకార్ల దురాగతాలను భరిస్తూతమ ప్రాణాలను సైతం అర్పించినఅమరవీరులైన వీరులకు జోహార్లు..ఎందరో త్యాగ ధనుల పుణ్యఫలంఆత్మ బలిదానాల కర్మఫలంసామాన్యుల సాహసాల కృషి ఫలంసమరయోధుల త్యాగఫలం నేడు తెలంగాణ..బానిస సంకెళ్ల నుంచి విముక్తి కోసంపోరాడి అలసిపోయిన హృదయాలు ఎన్నోఅణువణువు పోరాట స్ఫూర్తితో రగిలిఏళ్ళ కలలు సాకారం చేసుకున్న పవిత్ర దినం...పోరాటాలతో అలసిపోయిన పురిటి గడ్డరేపటి తరం కోసం అహర్నిశలు శ్రమించిబానిస సంకెళ్ల విముక్తినికలిగించెనుప్రాణాలర్పించి ఫలితాన్ని స్వీకరించినది..60 ఏళ్ల నిత్య పోరాటాలు సాగించిచిరకాల స్వాతంత్ర వాంఛ నెరవేర్చుకునేయోధుల బలిదానాల విజయాలతోనేడు నవ తెలంగాణ ఆవిర్భవించెను..అవమానాలు ,అసమానతలు అంతము చేస్తూఆత్మగౌరవ నినాదముతో ఊపిరి పోస్తూఅసువులు బాసిన అమరవీరులకు నివాళులర్పిస్తూనిత్య వసంతము వికసించాలని కాంక్షిస్తున్నాం..ఆర్థిక అసమానతులను దాటుకుంటూస్వరాష్ట్రములో సమానత్వాన్ని సాధిస్తూస్వవలంబన దిశగా నిత్యం అడుగులు వేస్తూబంగారు తెలంగాణ సిద్ధించాలని ఆశిస్తున్నాంఅని అన్నారు అలాగే.కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇల్లు,రాజీవ్ యూవ శక్తి, భూ భారతి, ఎస్సి వర్గీకరణ, ప్రజలకు ఎంతో మేలు జరుగుతుదాని అన్నారు,ఈ కార్యక్రమంలో మండల మాజీ వైఎస్ ఎంపీపీ పిల్లి వీరన్న, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూగులోత్ బిక్కు నాయక్, మైనారిటీ సెల్ అధ్యక్షులు జంగిర్ పాషా, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గాడిపల్లి జీవన్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గంగారబోయిన శ్రీనివాస్, కొత్త శేఖర్,దాసరి శ్రీనివాస్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు చాట్ల రామచంద్ర, జినక శేఖర్, గంగాధరి ఉప్పలయ్య,గుండ్ల నిరంజన్,బొల్లు వెంకన్న కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు గందశ్రీరి ఉపేందర్, దాసరి యాకన్న, తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**కొత్తగూడ జూన్ 2 ప్రజాజ్యోతి:** కొత్తగూడ మండల బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేణు యాదవ్ మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా పోరాటాలు చేసి, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా స్వరాష్ట్ర సాధన కోసం ఎందరో వీరులు ఉద్యమం చేసిన చరిత్ర తెలంగాణ మట్టికి ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఈసం సాయి కిరణ్, అధికార ప్రతినిధి బానోత్ నెహ్రు నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు ధనసరి శ్రీరాములు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సల్లూరి సారంగపాణి, మైనార్టీ సెల్ అధ్యక్షులు యాకుబ్ పాషా,మాజీ ఎంపీటీసీ మోకాళ్ళ వెంకటేష్. మాజీ సర్పంచ్ బానోత్ వీరన్న, గుంజేడు ముసలమ్మ ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ వాసం వెంకన్న, కొత్తగూడ గ్రామ పార్టీ అధ్యక్షులు దారం సమ్మయ్య, పార్టీ సీనియర్ నాయకులు కాసర్ల సాంబయ్య,తేజవత్ మురళి నాయక్, అజ్మీర రాజన్న నాయక్, జిమ్మిడి శ్రీనివాస్, పస్తం ఎల్లయ్య, పినబోయిన అశోక్, బొల్లు శ్రీను,తదితరులు పాలుగోన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం



**టేకుమట్ల జూన్ 02 ప్రజజ్యోతి న్యూస్:** టేకుమట్ల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సాధించుకొని 12వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా సోమవారం టేకుమట్ల బిజెపి మండల ఆధ్యక్షులు గుర్రపు నాగరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేశారు. అనంతరం గుర్రపు నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలోని నాలుగు కోట్ల ప్రజల కోరిక నెరవేర్చుకోవడానికి చిన్న పెద్ద తేడా అని లేకుండా తెలంగాణ ఉద్యమం కోసం ఎన్నో ఉద్యమాలు చేసి ఉద్యోగులు, రైతులు ,అని తేడా లేకుండా యువతీ యువకులు అందరూ పాల్గొని తెలంగాణ సాధన కోసం ఎంతోమంది అమరులై సాధించుకున్న తెలంగాణలో మన నిధులు,మన నియమకాలు,మన ఉద్యోగాలు అనే నినాదంతోని తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఏకతాటిపై నిలబడి ప్రత్యేక తెలంగాణను సాధించుకోవడం జరిగిందని .ఈ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం భారతీయ జనతా పార్టీ కృషి ఎనలేనిదని మొదటి నుండి ప్రత్యేక తెలంగాణకు కట్టుబడి మద్దతుగా నిలిచి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోనే క్రీ:శే:మాజీ కేంద్ర మంత్రివర్యులు తెలంగాణ తల్లి సూక్ష్మ స్వరాజ్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో కృషి చేశారని పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ యువతి యువకులు ఎవరు కూడా బలిదానాలు చేసుకోవద్దు భారతీయ జనతా పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కట్టుబడి ఉన్నదని చెప్పిన తెలంగాణ తల్లి మాట నిలబెట్టుకుని మన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సా ద˝ న క˝ ం వ ం ం ద ం ం డి మద్దతు తెలిపిన భారతీయ జనతా పార్టీకి మనమందరం రుణపడి ఉన్నామని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలంగాణ రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉన్నదని మీరందరూ భారతీయ జనతా పార్టీకి మద్దతుగా నిలిచీ మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారాధ్యంలో తెలంగాణను కూడా దేశంలో నే రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే విధంగా చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బండారి సమ్మయ్య,జిల్లా నాయకులు భట్టల మొగిలి,జిల్లా కౌన్సిలర్ మేంబర్ నా%శీ%సాని రమేష్ ,మండల నాయకులు జొన్నల రవీందర్,దానవేణి కుమార్ ,చిలుక మహేందర్ ,చిలుక ప్రణీత్ ,చిట్యాల విజయ్ కుమార్ ,సంధ్య ప్రభాకర్ ,సతీష్ గౌడ్,బూత్ అధ్యక్షులు సాదా సుదర్శన్ ,శ్రీనివాస్ ,లక్ష్మణ్ ,వెంకటేష్ ,మంద వెంకటేష్, అజయ్ ,మూడెత్తుల కొమురయ్య, హరీష్ ,బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణపురం మండల నూతన బిజెపి కమిటీ



**గణపురం ప్రజాజ్యోతి జూన్ 02:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ని పురస్కరించుకొని మండలాల వారీగా మండల పార్టీ కమిటీ ని ప్రకటించడం జరిగింది భారతీయ జనతా పార్టీ గణపురంమండల కమిటీ అధ్యక్షులు ఊర నవీన్ రావు ఉపాధ్యక్షులు మాదాసు మొగిలి డాకూరి కృష్ణ రెడ్డి కుక్కముడి రమేష్ నడిగొట్టు సౌజన్య ప్రధాన కార్యదర్శులు చేలుమాళ్ళ ప్రవీణ్ కుమార్ బోనగాని రాజశేఖర్ కార్యదర్శులు ఆకారపు భాగ్యమ్మ నాంపల్లి అరుణ బుర్రి నరేష్ భాషబోయిన నరేష్ కోశాధికారి వడ్డెం రాజశేఖర్ మరియు 34 మంది కార్యవర్గ సభ్యులతో ప్రకటించడం జరిగింది.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్బవా దినోత్సవం



**గణపురం ప్రజాజ్యోతి జూన్ 02:**గణపురం మండల కేంద్రం లో జాతీయ జెండాకు వందనం చేయడం జరిగింది అనంతరం మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రము 1200 మంది అమరుల త్యాగ ఫలం 4 కోట్ల తెలంగాణ ప్రజలు కొట్లాడి తెచ్చుకున్న స్వరాష్ట్రము అని తెలుపుతూ పార్లమెంట్ లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర బిల్లు ప్రవేశ పెట్టినపుడు అప్పటి భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత తెలంగాణ చిన్నమ్మ సుష్మ స్వరాజు మద్దతు తెలుపుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కు కృషి చేసారు అందుకు తెలంగాణ రాష్ట్ర ప్రజల తరుపున ధన్యవాదములు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు బొద్దుల మొగిలి, సోమా దామోదర్ మండల నాయకులు చేలుమల ప్రవీణ్ కుమార్, బోనగాని రాజశేఖర్, కంకణాల వంశీ, రేపాక సంతోష్,బుర్రి నరేష్ మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

## జెండా ఆవిష్కరించిన ఉద్యమకారుడు భైరగాని కుమారస్వామిగౌడ్



**గణపురం ప్రజాజ్యోతి జూన్ 02:** గణపురం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలను భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారుడు భైరగాని కుమారస్వామి గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, సీనియర్ నాయకులు గంజి జన్నయ్య,మాజీ సర్పంచ్ లు రామంచ భద్రయ్య,పెంచాల రవీందర్,గంధం ఓదాకర్,మాజీ ఎంపీటీసీ మందఅశోక్రెడ్డి,గ్రామశాఖఅధ్యక్షులుఏడెల్లి మల్లారెడ్డి, వైనాలావెంకటేష్,రాంనర్సింహారావు,పులిగిల్ల సమ్మయ్య,ఈడబోయిన సంతోష్, నాయకులు మార్త సుధాకర్,గండు శ్రీధర్,బోట్ల స్వామి,జాలిగాపు రవి,భాషబోయిన నాగరాజు,పుల్లూరి తిరుపతి రావు, చెరుకు శివాజి,పసుల రవి,అమరాజు తిరుపతి,యాత్ నాయకులు గాజర్ల చింటూ గౌడ్, వాజిత్, పాశికంటి రామకృష్ణ, మార్క సాయి గౌడ్, తాళ్లపెల్లి సాయి వర్ధన్ గౌడ్,పబ్బ రాము,సింహాచలం,మార్క వికాస్,అరెల్లి అభి,హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్యమిత్రుడి కుటుంబానికి చేయూత



**పర్వతగిరి, జూన్ 2 (ప్రజాజ్యోతి):**
తమతో పదవ తరగతి వరకు కలిసి చదువుకున్న బాల్యమిత్రుడు అకాల మరణం చెందితే అతని కుటుంబానికి ఆర్థిక చేయూత అందించారు తోటి స్నేహితులు. వివరాలలోకెళితే పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన కట్ట శ్రీనివాస్ (39) ఇటీవల అకాల మరణం చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కట్ట శ్రీనివాస్ తిమ్మాపూర్ లోని నూతన విద్యాలయంలో పాఠశాల విద్యను అభ్యసించాడు. తనతో కలిసి చదువుకున్న 2000-01 విద్యా సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ మిత్రులంతా కలిసి 90వేల రూపాయలు సేకరించారు. ఆదివారం కట్ట శ్రీనివాస్ కుమార్తెల పేరుపై 90వేల రూపాయలను ఫిక్స్ డిపాజిట్ చేసి పత్రాలను అందించారు. మరియు ఒక క్వింటాల్ బియ్యం అందజేశారు. ఎల్లవేళలా బాల్యమిత్రుని కుటుంబానికి బాసటగా ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో కట్ట శ్రీనివాస్ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ లో పాల్గొన్న జవాన్ కు సన్మానం



**గార్ల,జూన్ 2(ప్రజా జ్యోతి):** పేహాల్గం ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్ పై జరిగిన యుద్ధంలో జమ్మూకాశ్మీర్ లో విధులు నిర్వహిస్తూ పాకిస్తాన్ యుద్ధ సమయంలో పోరాటం చేసి యుద్ధంలో ప్రత్యక్షంగా పాల్గొని ఆపరేషన్ సింధూర్ ని విజయవంతం చేసుకుని సెలవులపై ఇంటికి వచ్చిన జవాన్ భారత ఆర్మీ సోల్జర్ భానోత్ కమలాకర్ కు భూక్య రామ్ కుమార్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలుకుతూ శాలువా తో సత్కరించిన పెద్ద కిష్టాపురం యువకులు. కమలాకర్ లాంటి వీర జవాన్ కమలాకర్ ను కన్నందుకు తన తల్లి అయిన బానోత్ బుల్లి అమ్మను కూడా సన్మానించడం జరిగిందిఈ కార్యక్రమంలో రాజేందర్, జ్యోతిబాస్, బాలకృష్ణ, బుధుడు నానేష్, సంతోష్,శివ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ పునః ప్రతిష్ట కార్యక్రమం విజయవంతం



**టేకుమట్ల జూన్ 02 ప్రజాజ్యోతి న్యూస్:**
అంకుషాపూర్ ,సోమనపల్లి గ్రామ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ పునః ప్రతిష్ట కార్యక్రమంలో ఆలయ నిర్మాణ శిల్పి దుర్గారావు మరియు నందికొండ రామ్ రెడ్డి,పెంట రమేష్ ,పెద్దోజు రమణాచారి (మీ సేవ)అలాగే ఆలయాన్ని విద్యుత్ కాంతులతో అలంకరించి ఈ కార్యక్రమానికి బ్రహ్మాండంగా జరగడానికి కృషిచేసిన చింతి రెడ్డి కొండల్ రెడ్డి, దేవేందర్ పటేల్ కు గ్రామ ప్రజలు చిరు సన్మానం చేశారు.

## బయ్యారంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**బయ్యారం,,జూన్ 2. ప్రజా జ్యోతి:**
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం బయ్యారం మండలంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జెడ్పి సిఈఓ పురుషోత్తం,ఎంపీడీవో విజయలక్ష్మి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నాగరాజు,వ్యవసాయ శాఖ కార్యాలయంలో రాంజీ నాయక్,పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ తిరుపతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ విజయ్ కుమార్,యునాని హాస్పిటల్లో డాక్టర్ శంకర్, కొత్తపేట విద్యుత్ ఉపకేంద్రంలో ఏఈ సుమన్,సొసైటీ కార్యాలయంలో మూల మధుకర్ రెడ్డి, వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రభుత్వ



విద్యాలయాలలో, కళాశాలలో, ప్రభుత్వ వసతి గృహాలలో సిబ్బంది జెండా ఆవిష్కరించారు. బిజెపి కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీను,గాంధీ సెంటర్ నందు నాయిని శ్రీనివాస్ రెడ్డి, ప్రైవేట్ పాఠశాలలో జెండా ఎగురవేసి తెలంగాణ రాష్ట్ర విశిష్టతను వివరించారు.గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయంలో సెక్రటరీలు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల సిబ్బంది తోపాటు మాజీ ప్రజా ప్రతినిధులు తిరుమల ప్రభాకర్ రెడ్డి,తుమ్మల శ్రీనివాస్,తిరుమల చంద్రరెడ్డి,వేల్పుల శ్రీనివాస్,తమ్మిశెట్టి వెంకటపతి,సుమన్,ఊకె రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్దల కల తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం

**- కాంగ్రెస్ పేదల ప్రభుత్వం-నియోజకవర్గ అభివృద్దే నా ఎజెండా**

**- నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తా**

**- రాష్ట్రంలోనే నియోజకవర్గన్ని ఆదర్శంగ తీర్చుదిద్దుతా : ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**స్టేషన్ ఘనపూర్, జూన్ 02 ( ప్రజాజ్యోతి ) :-**
నియోజకవర్గం లోని శివునిపల్లి లోని సిరిపురం గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలంగాణ ప్రభుత్వం 18 నెల కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ దేశానికి తలమానికంగా నిలిచిందని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, ఇందిరమ్మ రాజ్యంలో ఇల్లు లేని నిరుపేదలకు నాలుగు లక్షల 50వేల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఇవ్వడం జరిగిందని అన్నారు. 22,500 కోట్ల రూపాయలతో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు ఇవ్వడం జరిగిందన్నారు.గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. బిఆర్ఎస్ పాలనలో గ్రామీణ ప్రాంతాల ప్రజల సొంతింటి కల నెరవేరలేదన్నారు. కాంగ్రెస్ పపాలనలో ఇప్పుడు ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు ఇవ్వడం జరిగిందన్నారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలి అనేది నా ఉద్దేశం అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్న బియ్యం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. దేశంలో ఏక కాకంలో 21 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత తమ ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని స్పష్టం చేశారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహిస్తూ క్వింటాకు 500 బోనస్, రైతు భరోసా, మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అద్భుతంగా కొనసాగిస్తుందని తెలియజేశారు. 800 కోట్లతో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి, 26 కోట్ల రూపాయలతో రెవెన్యూ డివిజన్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణం, 50 కోట్లతో నియోజకవర్గంలోని సిసి రోడ్ల నిర్మాణం, 8 కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణం, ఘనపూర్ ను మున్సిపాలిటీగా ఏర్పాటు చేసుకున్నామని పేర్కొన్నారు. గతంలో అధికారంలో ఉన్న నాయకులు అధికారాన్ని అడ్డుపెట్టుకొని వేల ఎకరాల భూములను కబ్జా చేసి, వేల కోట్ల రూపాయల కూడ పెట్టారని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి జీర్ణించుకోలేకనే ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టబోతున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటుంది అని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన రాజకీయ భిక్షతోనే కడియం శ్రీహరి అంటే ఒక పని చేసే వ్యక్తిగా పేరు తెచ్చుకున్నాని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, ఆర్డిఓ డివిఎస్ వెంకన్న డి ఆర్ డి ఓ వసంత డిపిఓ స్వరూప మున్సిపల్ కమిషనర్ రవీందర్ మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని ఫ్లోరెన్స్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాంబాబు చిల్పూర్ గుట్ట చైర్మన్ శ్రీధర్ మార్కెట్ వైస్ చైర్మన్ ఐలయ్య, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి

**- గూడూరు గ్రామ నీటి కొరతను తీర్చడానికి 14 లక్షల నిధులు మంజూరు**

**- రైతులు రెవన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి - మానుకోట ఎమ్మెల్యే మురళీ నాయక్**





**గూడూరు,జూన్ 02,(ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మానుకోట ఎమ్మెల్యే భూక్యా మురళీ నాయక్ అన్నారు.సోమవారం గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని బొమ్మాయికుంట చెరువు నుండి గూడూరు గ్రామమునకు వాటర్ పైప్ లైన్ నిర్మాణం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే మురళీ నాయక్ హాజరై ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎండకాలంలో నీటి సమస్య ఉందని,ఎన్నో సంవత్సరాల నుండి నీటి కొరతతో బాధపడుతున్న గూడూరు గ్రామ ప్రజలు కోరిక నెరవేరిందని,ఇప్పటి నుండి గూడూరు,చెంద్రుగూడెం ప్రజలకు ఏటువంటి నీటి కొరత ఉండదని అన్నారు. అదేవిదంగా గత ప్రభుత్వంలో ధరణితో రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ధరణిని తీసేసి భూ భారతిని తీసుకొచ్చిందని, దీనితో రైతుల సమస్యలు తీరానున్నాయని, ఈనెల 3నుండి దాదాపు నెల రోజుల పాటు రెవన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారని,షెడ్యూల్ ప్రకారం రెవన్యూ అధికారులు గ్రామాలలో సదస్సులు నిర్వహించి,రైతులకు ఏమి సమస్యలు ఉన్న రెవన్యూ అధికారులు తెలియజేయాలనీ, రైతులందరు భూ భారతిని సద్వినియోగం చేసుకోవాలని రైతులకుసూచించారు.ఈకార్యక్రమంలో మిషన్ భగీరథ ఆర్డబ్ల్యూఎస్ డిఈశ్రీనివాస్,ఏఈ,గూడూరు గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి. మాధవ పెద్ది ప్రదీప్ రెడ్డి,మండల అధ్యక్షులు చిట్టె వెంకన్న,జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండమధు,చంటిస్వామి,వల్లెపునాగరాజు,మాజీసర్పంచులు, మాజీఉపసర్పంచ్లు,ఎంపిటిసి,లువార్డుమెంబర్లు,మండలకాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వరాష్ట్ర తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్**



**టేకుమట్ల జూన్ 02 ప్రజాజ్యోతి న్యూస్:** టేకుమట్ల మండల కేంద్రంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు సూచన మేరకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించినారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ త్రివర్ణ పతాకం జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ జూన్ 2 స్వరాష్ట్ర స్వప్నం సాకారం అయిన రోజుఆరున్నర దశాబ్దాల ఆకాంక్షలు నెరవేరిన రోజు నాలుగున్నర కోట్ల ప్రజల ఆత్మగౌరవ నినాదం. ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితం. అలుపెరగని పోరాటాలతో సాధించిన అంతిమ విజయం అసాధ్యభావనను,సుసాధ్యాం చేసిన శుభదినం ఈ రోజు అని సతీష్ గౌడ్ అన్నారు.స్వేచ్ఛ,సమానత్వం,సంక్షేమం,అభివృద్ధితో విరాజిల్లుతున్న మన ప్రజాపాలనకు నిలువెత్తు నిదర్శనం తెలంగాణ ప్రజల కాంక్షను తీర్చిన తల్లి,ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,మండల నాయకులు, యువజన కాంగ్రెస్ జిల్లా మండల నాయకులు.మాజీ ప్రజా ప్రతినిధులు.గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాధనలో ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



**జనగామ (కొడకండ్ల) జూన్ 02 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ సాధనలో ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. జూన్ 02 తెలంగాణ అవతరణ దినోత్సవం ను పురస్కరించుకొని కొడకండ్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పతాకావిష్కరణ చేసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేశారు. అమరుల త్యాగాలను గుర్తు చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ సాధనలో ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అమరుల కుటుంబాలకు, ఉద్యమకాలంలో కీలక పాత్ర పోషించిన యువతకు, మండల ప్రజలందరికీ ఆమె హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని, యువత తెలంగాణ ఆత్మగౌరవాన్ని నిలబెట్టేలా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో మండల నాయకులు, స్థానిక నాయకులు, నూనెముంతల సోమనరసయ్య, ధర్మవరపు బిక్షపతి, సాయికృష్ణ, నాగరాజు, వలబోజు రమేష్, రాజేష్, నారెడ్డి వెంకటరెడ్డి, అందె యాకయ్య, ఇదయ్య, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పిఏసిఎస్ మొదటి అంతస్తు భవనం,కాంపౌండ్ వాల్ ప్రారంభం

**- ప్రారంభించిన పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క**



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నర్సాపూర్ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం రూ. 25 లక్షల నిధులతో నిర్మించిన కార్యాలయ మొదటి అంతస్తు భవనంను,రూ.10 లక్షల నిధులతో నిర్మించిన కాపొండ్ వాల్ ను సోమవారం పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా,స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర,గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్ లతో కలసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,పిఏసిఎస్ చైర్మెన్ రమేష్,డిసిఓ సర్దార్ సింగ్,మండల తహసిల్దార్ గిరిబాబు,ఎంపిడిఓ రాజు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సింహులపేట మండల కేంద్రంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

**- ప్రభుత్వ కార్యాలయాలలో జండా ఆవిష్కరణ**

**-ఎస్సై మాలోత్ సురేష్**

**- వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ సంపేట రాము**



**నర్సింహులపేట జూన్ 2 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోమవారం మహబూబాబాద్ జిల్లా నర్సింహలపేట మండల కేంద్రంలో ని పోలీస్ స్టేషన్ లో ఎస్సై మాలోతు సురేష్, స్టేషన్ స్టాఫ్ పాల్గొన్నారు. అలాగే సహకార సంఘం కార్యాలయ%శీ% ముందు కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ సంపేట రాము జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గండ్ర వెంకట నరసింహారెడ్డి, బాలు నాయక్ మందుల సుధాకర్ దర్శనాల వెంకన్న బొబ్బ సంజీవరెడ్డి సీఈవో తండా వెంకన్న మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ వేడుకలు



**తొర్రూరు,జూన్2(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో న్యాయమూర్తి ధీరజ్ కుమార్ దామెర జాతీయ పతాకావిష్కరణ చేసి వందన సమర్పన చేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అయిలినేని ముకుందరావు,ఏజిపి లింగాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మైలపాక అశోక్ , సీనియర్ న్యాయవాదులు బండపల్లి వెంకన్న , కలువకొలను ప్రవీణ్ రాజు , వల్లపు మధుసూదన్ , పొనుగంటి ఏకాంబరం, వల్లపు ఐలోని , గంగాధర విజయ, గంపల ప్రవీణ్, గంధం గోపాల్, కోర్టు సిబ్బంది కోర్టు కానిస్టేబుల్ పాల్గొన్నారు . ఈకార్యక్రమ అనంతరం తెలంగాణ ఉద్యమ జేఏసీ కన్వీనర్ ఉద్యమకారులు ప్రవీణ్ రాజును జడ్జి ధీరజ్ కుమార్, న్యాయవాదులు ఘనంగా సన్మానించి ఆయన ఉద్యమ స్ఫూర్తిని కొనియాడారు.ఆ తరువాత న్యాయవాదులు తొర్రూరు డివిజన్ ంద్రంలోని అమరవీరుల స్థూపం దగ్గర తెలంగాణ అమరవీరులకు మౌనం పాటించి నివాళులర్పించారు.

## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద నివాళులు




**బయ్యారం జూన్ 2 ప్రజా జ్యోతి:**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం :.... తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బయ్యారంలో తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద సిపిఐ ఎమ్మెల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో అమరవీరులకు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కామ్రేడ్స్ యాకన్న, తుడుం వీరభద్రం, రామగిరి భిక్షం లు మాట్లాడుతూ నైజాం రజాకార్ల దోపిడీ, దౌర్జన్యాలకు, వెట్టి చాకిరీ అణచివేత కు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటం ఫలితంగా కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో10 లక్షల ఎకరాల భూములు పేదలకు పంచగా, 3000 గ్రామాలు విముక్తి సాధించాయ న్నారు. అనంతరం దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు జరిగిన తర్వాత పటేల్ సైన్యం కమ్యూనిస్టులు నాయకత్వం లో జరిగినటువంటి విముక్తి ప్రాంతాలను మళ్ళీ భూస్వాములకు రక్షణగా నిలబడి సాధించుకున్న భూములను భూస్వాములకు అప్పగించే కుట్ర చేశారు. 1969 తెలుగు దశా ఉద్యమంలో 369 మంది పైగా ఆత్మ బలిదానాలు జరిగాయి. అనంతరం తెలంగాణ ప్రాంతం లో జరుగుతున్న వివక్షకు వ్యతిరేకంగా పెద్దమనుషుల ఒడంబడక ,శ్రీకృష్ణ కమిటీ, ముల్కి నిబంధనలు, అనేకం అమలు అయినటువంటి స్థితి నెలకొంది. తదనంతరం మలిదశ ఉద్యమంలో 2008 నుండి 2014 వరకు జరిగినటువంటి మలిదశ ఉద్యమం 1200 మంది పైగా అమరయ్యారు. నీళ్ళు ,నిధులు, నియామకాలు మౌలిక అంశాలపై దశలవారి ఆందోళన ఫలితంగా 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఏ లక్ష్యాల కోసం అయితే ఏ ఆశయాల కోసం అయితే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నాము కెసిఆర్ ఏ ఒక్కటి కూడా పరిష్కారం చేయలేదు. నియామకాలు ఆయన కుటుంబానికి తప్ప మిగతా నాలుగు కోట్ల జనాలకు అవకాశాలు కల్పించలేదు. మన తలాపన ఉన్న గోదావరి జలాలు మనకు దక్కకుండా ఆంధ్రావలస పాలకులు చేసిన కుట్రలే మళ్లీ కెసిఆర్ ప్రభుత్వంలో కొనసాగింది. దాని కొనసాగింపు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి భూములకు ఏ ఒక్క ఎకరాన్ని కూడా నీళ్లు అందించేటువంటి పరిస్థితి లేదు. సీతారామ ప్రాజెక్టు పేరుతో ఏజెన్సీ ప్రాంతాలను నీళ్లు రాకుండా అడ్డుకుంటూ తీరని అన్యాయం చేస్తున్నారు పాలన ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వ్యతిరేకంగా ఏఆశయాల కోసం అయితే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నామో వాటి పరిష్కారం కోసం ప్రజా ఉద్యమంలో ప్రజలందరిని భాగస్వామ్యం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుడుం వీరభద్రం, రామగిరి బిక్షం ,నేతకాని రాకేష్ ,ఏపూరి వీరభద్రం, గంగారపు బిక్షం ,యుగంధర్, వీరబోయిన ఐలయ్య ,మహేష్, మురళి , తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ

**ఎం.పీ.డీ.వో జి .కిషన్**

**రాయపర్తి జూన్ 2 ప్రజా జ్యోతి:**
రాయపర్తి మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలోమంగళ వారం మధ్యాహ్నం 2.00 గం.లకు శాసన సభ్యులు పాలకుర్తి నియోజక వర్గం మామిడాల యశస్విని రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలు పంపిణీ చేయబడును అని రాయపర్తి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఎంపికైన లబ్దిదారులు మరియు ఇందిరమ్మ కమిటీల సభ్యులు సమస్తరాయపర్తిమండలఅధికారులు,గ్రామ ప్రత్యేకాధికారులు,నాయకులు అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా కోరనైనది.

# జిల్లా అభివృద్ధికి అన్నివర్గాల వారు సహకరించాలి

**- పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధుల కేటాయింపు**

**- తెలంగాణ ఉద్యమంలో పాత్రికేయులది కీలక పాత్ర - పంచాయతీ రాజ్,స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క**

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**
ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో రాష్ట్రం లోని పాత్రికేయులు కీలక పాత్ర పోషించారని,సబ్బండ వర్గాల వారి ఉద్యమాన్ని గ్రహించి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు. ములుగు జిల్లా అభివృద్ధికి అన్ని వర్గాల వారు సహకరించాలని, ఇక్కడి పర్యాటక ప్రాంతాలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని ఆమె తెలిపారు. సోమవారం ములుగు జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ దివాకరతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఇవ్వని హామీలను అమలు చేస్తున్నదని, సంక్షేమ ఫలాలను అందించడానికి ఆరూలను గుర్తించడం జరుగుతున్నదని వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో కొన్ని ఇబ్బందులు ఏర్పడుతున్నప్పటికీ నిజమైన అర్హులకు ఇల్లు కేటాయించడం జరిగిందని, సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఇందిరమ్మ ఇండ్లను కేటాయించిన వారి పేర్లు నమోదు కావడంతో ప్రస్తుతం నూతనంగా ఇందిరమ్మ ఇండ్లుమంజూరు కావడం లేదని, మఈ విషయం ఈనెల 5న జరగనున్న మంత్రివర్గ సమావేశంలో చర్చించడం జరుగుతుందని,ఇండ్లు మంజూరుకానీ నిరుపేదలు ఆందోళన చెందవద్దని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై నిరంతరం సమావేశాలు నిర్వహించడమే కాకుండా ప్రతి మండలానికి ప్రత్యేక అధికారిని నిర్మించాలని కలెక్టర్ ను ఆదేశించారు. రానున్న మహామేడారం జాతరను పురస్కరించుకొని ఇప్పటికే 35 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని,మరో 100 కోట్ల రూపాయలతో శాశ్వత పనులను నాణ్యతతో పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. రూ.6 కోట్ల రూపాయలతో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడంతో పాటు పర్యాటకులను ఆకట్టుకునే విధంగా పలు జంక్షన్ లలో సింబల్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఐదు కోట్ల రూపాయలతో మేడారంలోని జంపన్న వాగుపై సుందరీకరణ పనులు పూర్తిచేయనున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో కోటిన్నర రూపాయలతో ఏటూరునాగారం మండల కేంద్రంలో కోటి రూపాయలతో కూరగాయల మార్కెట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను డిగ్రీ కళాశాల వద్దకు




తరలించడానికి చొరవ చూపి కాలేజీస్థలంలో ఏర్పాటు చేయడానికి స్థల పరిశీలన చేయాలని కలెక్టర్ కు సూచించారు. రైతులు లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలి.

**జిల్లా కలెక్టర్ దివాకర**

ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కావడంతో జిల్లాలోని రైతులు లైసెన్సు కలిగిన విత్తన దుకాణం లోనే విత్తనాలు కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర అన్నారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విత్తనాలు కొనుగోలు చేసే విషయంలో రైతులకు అవగాహన కల్పించడానికి వారం రోజులపాటు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని,ప్రతి రైతు విత్తనాలు కొనుగోలు చేయగానే రసీదు తీసుకోవాలని సూచించారు. రానున్న రోజులలో విత్తనాలు అమ్మే వ్యాపారులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని,లూజుగా విత్తనాలు అమ్మకం చేస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు అమ్మకాలు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధంచేశామని, దీనిపై సంబంధిత అధికారులకు ఎప్పటికప్పుడు సూచనలు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతంజిల్లాలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వివిధ దశలో ఉన్నాయని,లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించడం జరుగుతుందని వివరించారు. జిల్లాలోని అర్హులందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, పారదర్శకంగా ఇండ్లను కేటాయిస్తున్నామని అర్హులు ఎవరు ఆందోళన చెందవద్దని తెలిపారు. మొదటి దశలో 3 వేల 500 వందల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా ఐటీడీఏ పరిధిలో మరో 15 వందల ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నారని అన్నారు. విలేకరుల సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, అదనపు కలెక్టర్ సంపత్ రావు,ఆర్డీఓ వెంకటేష్, డిపిఆర్ఓ రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-జెండా ఆవిష్కరణ చేసిన మండల అధ్యక్షులు తాత గణేష్.**

**బయ్యారంజూన్ 2. ప్రజా జ్యోతి:**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బయ్యారం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బయ్యారం మెయిన్ రోడ్ అంబేద్కర్ సెంటర్ నందు పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్ జెండా ఆవిష్కరణ చేసి ప్రజలందరికీతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూపొద్దుపొడుపును చూసిన తెలంగాణ బిడ్డలు, ఆనాటి చీకట్లను చీల్చుకుంటూ బయటికొచ్చిన రోజు జూన్ రెండు అని, ఆ మాట తలుచుకుంటేనే తెలంగాణ ప్రజల గుండె ఉప్పొంగుతుందని, ఇది ఒక దినోత్సవం కాదు వందల మంది వీరుల నెత్తురుతో వేల మంది త్యాగాలతో లక్షల మంది పోరాటాలతో పుట్టిన పండుగ ఇది. కథ కాదు తరతరాల ఆవేదన ఆత్మగౌరవ పోరాటగాథ అని తెలంగాణ ప్రత్యేక



రాష్ట్రంగా ఏర్పడ్డాక కేసిఆర్ నాయకత్వ పరిపాలనలో ప్రగతిఫలాలు ప్రతి ఇంటికీ చేరాయని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరిశాయని తెలియజేస్తు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ,ఐలయ్య,మురళి నాయక్, లక్ష్మణ్ నాయక్,జగన్, వీరన్న,రాంకోటి,శ్రీను, దేవోజి,నీలారపు సంపత్ యాదవ్,కీర్తి ఉదయ్, పోతుగంటి గణేష్,గణేష్,ఆర్.వి,రవి,చందు సందీప్,రచ్చ చంద్రమౌళి,మునేందర్,తొట్టి హరీష్,అనిల్,రాజేష్,లింగస్వామి,వీరబాబు,రావూరిశరత్,పుల్లయ్య,రాము,యాకయ్య,సురేష్,బి.ఆర్.ఎస్. పార్టీ మండల మాజీ ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో పరుగులు తీస్తున్న ములుగు జిల్లా

**- అర్హులందరికీ సంక్షేమ ఫలాలు- మిస్ వరల్డ్ సుందరీమణులను ఆకట్టుకున్న రామప్ప శిల్పాలు**

**- జిల్లా అధికారులు చేస్తున్న సేవలను మరవలేము- 12వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న మంత్రి సీతక్క**



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా అభివృద్ధి పథంలో పరుగులు తీస్తున్నదని,జిల్లాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను విజయ వంతంగా అమలు చేస్తున్న అధికారుల సేవలను ఎన్నటికీ మర్చిపోలేమని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు.రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందేవిధంగా చర్యలు తీసుకుంటున్నాం అని తెలిపారు.సోమవారం 12వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు తంగేడు మైదానం లో జరిగిన కార్యక్రమంలో మంత్రి సీతక్కతో పాటు జిల్లా కలెక్టర్ దివాకర,జిల్లా ఎస్పీ శబరీష్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, అదనపు కలెక్టర్లు మహేందర్ జీ,సంపత్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క జాతీయ జెండాను ఎగరవేసిన అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా ప్రజలనుద్దేశించి మంత్రి సీతక్క మాట్లాడుతూ.. పేదల సంక్షేమం,సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచస్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్ లక్ష్యాలను సాధించడానికి తెలంగాణ రైజింగ్ – 2047 విజన్ పేరుతో ముందుకు సాగుతుందని,ఈ – డివిజన్ డాక్యుమెంట్ భవిష్యత్తు తెలంగాణకు భగవద్గీతగా మారి తెలంగాణ రాష్ట్ర రూపురేఖలు మార్చేస్తుందని అభిప్రాయపడ్డారు.రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో పలు పథకాలను అందచేయడం జరుగుతుందని, దీంతోపాటు మహిళలు రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా ప్రయాణం చేయడానికి మహాలక్ష్మి పథకాన్ని అమలుచేస్తుందని అన్నారు.అంతేకాకుండా ఆడబిడ్డల కన్నీళ్లు తుడవాలనే లక్ష్యంతో 500 రూపాయలకే వంట గ్యాస్ అందచేయడం,గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తును అందించడం జరుగుతుందని అన్నారు. స్త్రీ,శిశు సంక్షేమశాఖ ద్వారా గర్భిణీ స్త్రీలకు పాలిచ్చే తల్లులకు పౌష్టికాహారం అందించడంతో పాటు చిన్నారులకు బాలామృతం అందజేయడం జరుగుతుందని, గతంలో వికలాంగులను గుర్తించడం కోసం 7 రకాల వైకల్యాలు మాత్రమే సదరం క్యాంపుల్లో గుర్తించగా నేడు 21 రకాల వైకల్యాలను గుర్తించి గుర్తింపు పత్రాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. కల్యాణలక్ష్మి / షాదీ ముబారక్ పథకం ద్వారా పేదలకు ఒక లక్ష 116 రూపాయలు అందించడం, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా పేదలకు పనిదినాలు కల్పించడం,రైతు రుణమాఫీ కార్యక్రమాలను విజయ వంతంగా కొనసాగుతున్నాయని అన్నారు.పౌరసరఫరాల శాఖ ద్వారా రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, ఈనెల ఒకటి నుండి ఆగస్టు వరకు మూడు నెలలకు సరిపడా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని వివరించారు. ఎస్సీ వర్గీకరణ చేయడంతో పాటు రాష్ట్రంలో కుల గణన నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని,ఒక సంవత్సరంలోనే రాష్ట్రంలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడంతో పాటు ప్రైవేటు రంగంలో లక్ష ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.అన్ని కులాల విద్యార్థినీ విద్యార్థులు ఒకే చోట విద్యాభ్యాసం చేయడానికి యంగ్ ఇండియా సమీకృత నిర్మించడం జరుగుతుందని, నిరుపేదలకు సొంతింటి కల నిజం చేయాలన్న ఉద్దేశంతో రూ.5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమం చురుకుగా కొనసాగుతుందని,గిరిజనుల భూములకు సాగునీరు,విద్యుత్ సదుపాయం కల్పించడం కోసం ఇందిరా సౌర గిరిజల వికాసం కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని అన్నారు.ప్రపంచ సుందరీ మణుల పోటీలను రాష్ట్రంలో నిర్వహించి విజయం సాధించడంతో పాటు 33 దేశాల సుందరీ మణులు యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని సందర్శించి ఫిదా అయ్యారని ఆనందం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో భూ భారతి చట్టం తెచ్చి రైతులకు ఇబ్బందులు కలగకుండా పట్టాలు అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో నూతనంగా మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేయడమే కాకుండా ప్రభుత్వం వైద్యశాలల ద్వారా మెరుగైన వైద్య సేవలను అందించడం జరుగుతుందని అన్నారు. గిరిజన అభివృద్ధి శాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, రహదారులు భవనాల శాఖ ద్వారా పలు రకాల భవనాలను నిర్మించడంతో పాటు



లింక్ రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చేస్తున్నామని, నూతన కలెక్టర్ భవన నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అటవీ శాఖ ద్వారా జిల్లాలో బ్లాక్ బెర్రీ ఐలాండ్ అరణ్య క్యాంప్, లక్నవరం జంగిల్ క్యాంప్, ట్రెక్కింగ్ మార్గాలు, బోగత జలపాతం,రాక్షస గుహలతో పాటు పలుచోట పర్యాటక ప్రాంతాలను ఏర్పాటు చేసి దేశ విదేశాలను ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దడం జరిగిందని వివరించారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటు న్నారని, రానున్న రోజులలో జిల్లా అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తామని సీతక్క తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,ప్రజలు, ప్రజా ప్రతినిధులు,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ జిల్లాలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ

# దినోత్సవ వేడుకలు



హనుమకొండ జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో...

**హనుమకొండ ప్రతినిధి జూన్ 2 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రఆవిర్భావ దినోత్సవ వేడుకలు హనుమకొండ జిల్లాలో జిల్లా ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో..



పరకాల ఆర్డీఓ ఆఫీసులో ...



పరకాల మున్సిపల్ కార్యాలయంలో...



పరకాల అమరధామములో..



పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో



హనుమకొండ భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో..



పరకాల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో



హనుమకొండ కుడా ఆఫీసులో

## ఘనంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు

# కండె సుధాకర్ జన్మదిన వేడుకలు

**భీమదేవరపల్లి జూన్ 2 ప్రజా జ్యోతి**



దళిత యువ రత్న అవార్డు గ్రహీత,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,మండల జాయింట్ సెక్రెటరీ కండె సుధాకర్ పుట్టినరోజు వేడుకలు హనుమకొండలోని మాజీ శాసనసభ్యులు వొడితెల సతీష్ కుమార్ నివాసంలో ఆయన సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సతీష్ కుమార్ కండె సుధాకర్ ను ఆశీర్వదించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.అలాగే అంబేద్కర్ సంఘం ఉద్యమంలో తన వంతు పాత్ర పోషిస్తూ దళిత బహుజన అభ్యున్నతి కోసం పోరాడుతున్నారన్నారు.ఆయన చేసిన బహుజన ఉద్యమాలు, సామాజిక సేవలకు దళిత యువ రత్న అవార్డు రావడం గర్వకారణ మన్నారు.సుధాకర్ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని,మరింత సామాజిక సేవ చేయాలని, జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని మాజీ ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ సందర్భంగా తను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు కండె సుధాకర్ కృతజ్ఞతలు తెలియజేశారు.పుట్టినరోజు సందర్భంగా పలువురు నాయకులు,ప్రముఖులు సుధాకర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# భీమారంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



**హసన్ పర్తి, జూన్-02(ప్రజాజ్యోతి):**
హసన్ పర్తి మండలం భీమారం లోని బస్ స్టాప్ వద్ద ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సంఘాల ప్రేమ్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేకమంది బలిదానాలు త్యాగాలు పోరాటాలు చేయడం వలన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన సోనియా గాంధీకి తెలంగాణ ప్రజలు ఎప్పటికి రుణపడి ఉంటారని వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బూర సారంగపాణి, మార్క రాజు, తెలంగాణ ఉద్యమకారుడు ఆకుల కుమార్, ముచ్చ వెంకటస్వామి,యువజన సంఘ నాయకులు సంఘాల చిట్టిబాబు, సంఘాల పరమేష్,అల్లం సన్ని పటేల్, బూర నరేష్, సంగాల కోటి, పెండ్యాల వీనస్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# ఘనంగా అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ...

- అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి
- కులమతాలకు అతీతంగా అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ..
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**ఆత్మకూరు, జూన్ 02 (ప్రజాజ్యోతి):**
అంబేద్కర్ ఆశయాలను కులమతాలకు అతీతంగా కొనసాగించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. సోమవారం ఆత్మకూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ నిర్మాణ కమిటీ మంద రవి, సంగె మహేందర్, బరుపట్ల కిరిటీ, అయోధ్య ఆధ్వర్యంలో నిర్మించిన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ముఖ్య అతిధిగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య పాల్గొని అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేసారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అంబేద్కర్ ఒక కులానికే పరిమితం కాదు అనే విదంగా అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కు కులమతాలకు అతీతంగా హాజరైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అంబేద్కర్ విగ్రహం మండల కేంద్రములో ఏర్పాటు చేసిన నిర్మాణ కమిటీకి





అభినందించి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఎస్సి డిపార్మెంట్ చైర్మన్ పెరుమాండ్ల రామకృష్ణ, మార్కెట్ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు బయ్యా కుమార్, ఆత్మకూరు మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, నాగెల్లి సామెల్, పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మదాసి శ్రీధర్, మండల అధ్యక్షులు తనుగుల సందీప్, వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, నీరుకుల్ల మాజీ ఎంపీటీసీ ఆర్షం వరుణ్ గాంధీ, ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షులు నద్దునూరి రఘు, మాజీ జడ్పీటీసీ కక్కెర్ల రాధిక రాజు, చౌళ్లపల్లి మాజీ సర్పంచ్ కంచె రవి కుమార్, మండల మైనార్టీ అధ్యక్షులు మొహమ్మద్ ఖాజా, పెద్దాపూర్ పిఏసియస్ వైస్ చైర్మన్ అంబటి రాజస్వామి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుండెబోయిన శ్యామ్, మున్నూరుకాపు అధ్యక్షులు కోల రాజు, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏరుకొండ రవీందర్ గౌడ్, మానగాని తిరుపతి, లక్కరసు కుమార స్వామి, ఎన్కతళ్ల రవీందర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**భీమదేవరపల్లి జూన్ 2 ప్రజా జ్యోతి**
ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు మండలంలో ఘనంగానిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వీరేశం, తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ రాజేష్, ముల్కనూర్ ఎస్సై సాయిబాబు, వంగర ఎస్సై దివ్య,ములుక నూరు సహకార గ్రామీణ పరపతి, మార్కెటింగ్ సొసైటీ ఆవరణలో సంఘ అధ్యక్షులు అల్గి రెడ్డి ప్రవీణ్ రెడ్డి జాతీయ జెండాను, సొసైటీ జనరల్ మేనేజర్ మార్పాటి రాంరెడ్డి సహకార జెండాను, కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానంలో దేవాలయ కార్యనిర్వాణాధికారి పి కిషన్ రావు, మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు, కార్య వర్గ సభ్యులు, సంఘ సభ్యులు, ఉద్యోగులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టెంపెల్లి ఐలయ్య,కెతిరి లక్ష్మారెడ్డి, పిడిశెట్టి కనకయ్య, ఊస కోయిల ప్రకాష్ , చంద్రశేఖర్ గుప్తా, కొలుగూరి రాజు,ఆదరి రవీందర్, గజ్జల రమేష్, సురేష్, నారగోని నరేందర్ గౌడ్, మండల పార్టీ యూత్ అధ్యక్షులు జక్కుల అనిల్ కుమార్, కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ మహిళా పార్టీ అధ్యక్షురాలు చిదురాల స్వరూప, ప్రెస్ కొమురయ్య ,మంగ రామచంద్రం, యాట పోలు శ్రీనివాస్, చింతరాజు,సిద్ధమల్ల వెంకటేష్, రాజమౌళి, కంతుల నరేందర్, రాజిరెడ్డి, మాడుగుల సంపత్ , సిద్ధమల్ల కృష్ణ,సుహాసిని,బొక్కల స్రవంతి,అన్నపూర్ణ, మంజుల, విజయ రెడ్డి, శ్రీలత, శారద, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితర కాంగ్రెస్ నాయకులు జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ధర్మారం గ్రామంలో శ్రీ ఉమా పారదీవ ధర్మ లింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



**భీమదేవరపల్లి జూన్ 2 ప్రజాజ్యోతి**
ధర్మారం గ్రామంలో శ్రీ ఉమా పారదీవ ధర్మ లింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమం కు విచ్చేసిన హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి. సోమవారంమండలం లోని ధర్మారం గ్రామం లో శ్రీ ఉమా పారదీవ ధర్మ లింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమం కు హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి విచ్చేసి లింగేశ్వర స్వామి దేవునికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి దర్శించుకోవటం జరిగినది. ధర్మారం గ్రామానికి విచ్చేసిన ప్రవీణ్ రెడ్డిని గ్రామస్థులు ఘనంగా స్వాగతించారు.అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ లింగేశ్వర స్వామి దేవుని ఆశీషులతో రైతులు అందరూ పాడి పంటలతో, ప్రజలందరూ సుఖ శాంతులతో ఆయురారోగ్యలతో, జీవించాలని కోరుకోవటం జరిగినది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ధర్మారం గ్రామస్తులు ,కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు

**జాతీయ జెండా గులాబీ జెండా ఎగురవేసిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు..**



**ఎల్కతుర్తి జూన్ 2 (ప్రజా జ్యోతి)**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద జాతీయ జెండా. గులాబీ జెండా ఎగరవేసి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎల్కతుర్తి మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ. తెలంగాణ కోసం కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి సబ్బండ వర్గాల ప్రజలను ఏకం చేసి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాడి తెలంగాణ సాధించారని అన్నారు విద్యార్థులు మేధావులు తెలంగాణ కోసం అమరులయ్యారని అన్నారు సాధించిన తెలంగాణను కెసిఆర్ రెండు పర్యాయాలు అన్ని రంగాలలో అభివృద్ధి చేసి దేశానికే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని అన్నారు అనంతరం ఎల్కతుర్తి మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గొల్లె మాధవి మహేందర్ నూతన గృహప్రవేశం జరుపుకోగా వారి ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, రైల్వే బోర్డు సభ్యులు యేల్మూరి స్వామి, మాజీ వైస్ ఎంపీపీ తంగేడ నగేష్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తంగేడ మహేందర్, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, మాజీ మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, సోషల్ మీడియా మండల అధ్యక్షులు గుండేటి సతీష్ నేత, మండల కార్యదర్శి జూపాక జడ్సన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు మదార్, వోడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్, మండల సీనియర్ నాయకులు గుండా ప్రతాప్ రెడ్డి, దుగ్యాని సమ్మయ్య, హింగే రాజేశ్వరరావు, సాతూరి చంద్రమౌళి, ఇరువాల సతీష్, జంగం రాజు, హింగే శివాజీ,కోరే రాజ్ కుమార్, రాజేశ్వర్ రావు, బుస్సరీ శివాజీ ఉట్కూరి కార్తీక్, పాటి భాగవాన్ గౌడ్, అడ్డురి నవీన్, అడ్డురి అనీల్, అడ్డురి శ్రీకాంత్, మైస పవన్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**మండలంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**ఆత్మకూరు, జూన్ 02, (ప్రజాజ్యోతి):**

రైతులు భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూరు తహసీల్దార్ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. సోమవారం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా అమరవీరుల కుటుంబ సభ్యులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రెవెన్యూ శాఖ, భూభారతి రెవెన్యూ సదస్సులు ప్రతి రెవెన్యూ గ్రామమునందు తేదీ 03-06-2025 నుండి నిర్వహించుటకు ఆదేశించినట్లు తహసీల్దార్ తెలిపారు. ఆత్మకూరు మండలంలోని వివిధ రెవెన్యూ గ్రామాలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4.00 వరకు భూ సమస్యలు కలిగిన రైతులు రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

**భూభారతి రెవెన్యూ సదస్సులు గ్రామాల వారిగా తేదీలు:**

03.06.2025, అగ్రంపహాడ్, ప్రైమరీ హై స్కూల్ అగ్రంపహాడ్, 04.06.2025, అక్కంపేట, జిల్లా పరిషత్ హై స్కూల్ అక్కంపేట, 05.06.2025, పెద్దాపూర్, జిల్లా పరిషత్ హై స్కూల్, పెద్దాపూర్, 06.06.2025, చౌళ్లపల్లి, ప్రైమరీ హై స్కూల్, చౌళ్లపల్లి, 09.06.2025, కామారం , ప్రైమరీ హై



స్కూల్, కామారం, 10.06.2025, పెంచికలపేట, ప్రైమరీ హై స్కూల్, పెంచికలపేట, 11.06.2025, నీరుకుల్లా, జిల్లా పరిషత్ హై స్కూల్, నీరుకుల్ల, 12.06.2025, కటాక్షపూర్, గ్రామ పంచాయితీ ఆఫీస్, కటాక్షపూర్, 13.06.2025, హౌస్ బుజుర్గ్, గ్రామ పంచాయితీ ఆఫీస్, హౌస్ బుజుర్గ్, 16.06.2025, కొత్తగట్టు,గ్రామ పంచాయితీ కొత్తగట్టు, 17.06.2025, మల్కపేట,గ్రామ పంచాయితీ ఆఫీస్ మల్కపేట, 18.06.2025, బ్రాహ్మణపల్లి,గ్రామ పంచాయితీ ఆఫీస్, ఆత్మకూరు, 19.06.2025, ఆత్మకూరు,గ్రామ పంచాయితీ ఆఫీస్, ఆత్మకూరు.

# రైతులు సాగు చేసిన పొగాకును కొనుగోలు చేసిన కాంట్రాక్టర్ మద్దతు ధర చెల్లించాలి

**తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ డిమాండ్..**

**ఎల్కతుర్తి జూన్ 2 ( ప్రజా జ్యోతి)**



ఎల్కతుర్తి మండల కేంద్రంలోని రైతులు సాగుచేసిన పొగాకును కొనుగోలు చేసిన కాంట్రాక్టర్ మద్దతు ధర చెల్లించకుండా మోసగించారని తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ తెలిపారు. సదరు కాంట్రాక్టర్ అన్నదాతకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం హింగే భాస్కర్ మాట్లాడుతూ. మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన సుమారు 40 మంది రైతులు 100 ఎకరాలలో గత 20 సంవత్సరాలుగా పొగాకు పంటను సాగు చేస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు. పండిన పంటను వీఎస్టీ లిమిటెడ్ కంపెనీకి మద్దతు ధరకు విక్రయించగా, ఈ ఏడాది అందుకు భిన్నంగా ప్రాంతానికి ఒక్క ధర చెల్లిస్తున్నారని వెల్లడించారు చింతలపల్లి కి చెందిన రైతులు సుమారు 800 క్వింటాళ్ల పొగాకును వి ఎస్ టి కంపెనీకి విక్రయించగా కిలో పొగాకు రూ. 60 నుంచి రూ. 80 వరకు మాత్రమే ధర నిర్ణయించారని తెలిపారు. ఇదే నాణ్యంతో ఉన్న పొగాకు కు రఘునాథపల్లి లో కిలోకు రూ. 100 నుంచి రూ. 120 వరకు చెల్లించారని ఆరోపించారు సదర్ కంపెనీ కాంట్రాక్టర్ వెంటనే రైతులకు న్యాయం చేయాలని కోరారు. లేనియెడల పొగాకు మద్దతు ధర చెల్లించని ఎడల మహా ధర్నా చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఎల్కతుర్తి జూన్ 2 (ప్రజా జ్యోతి)**



ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సర్కిల్ సెంటర్ కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జాతీయ జెండా ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. తెలంగాణ రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీతోనే సిద్ధించిందని తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న వివిధ కార్యక్రమాలను వివరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు సుకినే సంతాజి, బొల్లె పోగు డాక్టర్ రమేష్ బాబు, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు, సింగిల్ విండో డైరెక్టర్ ముప్పు మహేందర్, ఎల్కతుర్తి మాజీ సర్పంచ్ గొడిశాల యాదగిరి గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ (బక్కి), యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రటరీ మంద సుమన్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గొర్రె ఆదం, బచ్చు బాపురావు, అంబాల రమేష్, బత్తిని శ్రీనివాస్, మేకల బాబు, కుర్ర ప్రకాష్, వీరమల్లు, రంజిత్ రెడ్డి, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ లబ్ధిదారులకు పట్టాలు

**ఆత్మకూరు, జూన్ 02 (ప్రజాజ్యోతి):**



ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన ఇందిరమ్మ లబ్ధిదారులకు పట్టాలు అందించారు. తెలంగాణ అవతరణ దినోత్సవం పురస్కరించుకొని పరకాల నియోజకవర్గ కేంద్రంలో జరిగిన సమావేశంలో లబ్ధిదారులకు శాసనసభ్యులు ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా పట్టాలను అందించారు. ఈ మేరకు స్థానిక నాయకులు ఎమ్మెల్యే తో పాటుగా ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన లబ్ధి దారులకు పట్టాలను అందించే కార్యక్రమం లో పాల్గొన్నారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి నిర్మాణ పనులు ప్రారంభించాలని నాయకులు తెలిపారు. ప్రభుత్వం తెలిపిన నిబంధనల మేరకు నిర్మాణం చేపట్టిన వారికి దశల వారిగా డబ్బులు రానున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శ్వేత, కారోబార్ రాంబాబు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పరికిరాల వాసు, పర్వతగిరి రాజు, తనుగుల సందీప్, రేవూరి జయపాల్ రెడ్డి, పాపని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలు మరువలేనిది

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూది పాల బుచ్చిరెడ్డి**

**శాయంపేట జూన్ 2 ప్రజా జ్యోతి :**

తెలంగాణ రాష్ట్రం కోసం అమరులైన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్రాన్ని సుసంపన్నం చేసేందుకు ప్రభుత్వం ప్రజాపాలన చేస్తుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. సోమవారం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ, వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం ఆర్థికంగా, సాంకేతికంగా పురోగతి చెందుతుందనిఅన్నారు.సంస్కృతి సంప్రదాయాలలో పాటు పర్యావరణంలో ప్రపంచం తెలంగాణ వైపు చూస్తుందని కొనియాడారు. అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. మండల ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చల్లా చక్రపాణి, దుబాసి కృష్ణమూర్తి, వైనాల కుమారస్వామి, చిందం రవి, మసికే కుమార్, సాధు నాగరాజు, మరపెల్లి రాజేందర్, బాసని రవి, వరదరాజు, ప్రపంచ రెడ్డి, లదే రాజ్ కుమార్, పత్తి శీను, సుదర్శన్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదల జీవితాలలో వెలుగులు

**ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ**

**పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య,**




**పరకాల జూన్ 2 (ప్రజా జ్యోతి):**
తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేదలకు సొంత నివాసాలను కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు పథకాన్ని తీసుకువచ్చిందని, ఈ పథకం కింద ఎంపికైన అర్హులైన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో పరకాల నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణం లో జరుగుతున్నాయన్నారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు 1800 ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన మంజూరు పత్రాలను అందజేస్తున్నట్లు తెలిపారు. మంజూరు పత్రాలు అందుకున్న ఇందిరమ్మ ఇండ్లు పథకం లబ్ధిదారులు 15 రోజుల్లో ఇండ్ల నిర్మాణానికి ముగ్గులు పోసుకొని పనులు ప్రారంభించాలన్నారు. అనంతరం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ 67 వేల ప్రభుత్వ ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలోని ఆరు మండలాలకు సంబంధించిన ఇందిరమ్మ ఇండ్లు పథకం లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన కల్పించేందుకు స్టాల్స్, ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం బాగుందన్నారు. భూభారతి చట్టానికి సంబంధించి నడికుడ మండలం పైలెట్ మండలం గా ఎంపికైందని, ఆ మండలంలో దరఖాస్తులను స్వీకరించి భూ సమస్యల పరిష్కారానికి విచారణ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. మంగళవారం నుండి గ్రామాలలో నిర్వహించే రెవెన్యూ సదస్సులలో భూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులను అందజేయాలన్నారు. పరకాల నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులకు ఎమ్మెల్యే, ఎంపీ, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని 1841మహిళా సంఘాల సభ్యులకు రూ. 5.16కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కును, 1511 మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు సంబంధించిన రూ. 153 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కును ఎమ్మెల్యే,ఎంపీ, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి అడిషనల్ కలెక్టర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, పరకాల ఆర్డీఓ డాక్టర్ నారాయణ, తహసీల్దారులు, ఎంపీడీవోలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**హసన్ పర్తి, జూన్-02(ప్రజాజ్యోతి):**
హసన్ పర్తి మండల పరిధిలోని జయగిరి గ్రామం లో జూన్ 2 ను పురస్కరించుకొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయగిరి గ్రామ పంచాయితీ కార్యాలయం దగ్గర గ్రామ కార్యదర్శి రవి గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ వేడుకలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ స్పెషల్ ఆఫీసర్ సిహెచ్ వెంకటేశ్వర్లు హాజరై ఆయన మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగ ఫలితం ఈ తెలంగాణ రాష్ట్రం ఇలాంటి రాష్ట్రం మనకు ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ సంవత్సరంలో అడుగు పెడుతున్న తరుణంలో అందరికి మేలు జరగాలని, కొత్త కొత్త ప్రణాళికలతో రాష్ట్రం అభివృద్ధి వైపు వెళ్లాలని ఆకాంక్షిస్తున్నాను అని తెలియజేస్తూ గ్రామ ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ స్వీట్లు పంచుకుంటూ సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రవి గౌడ్, మాజీ ఎంపీటీసీ రేనుకుంట్ల పరమేశ్వరి అశోక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు




రామంచ ప్రభాకర్, ఉపాధ్యక్షులు కసరబోయిన సుభాష్, జే సంతోష్ గౌడ్, ఆర్ ప్రవీణ్, ఏ కుమార్, పి రాజ్ కుమార్,జి గట్టు స్వామి, జి సతీష్,టి సురేష్,టి రమేష్,కే మొగిలి,బి రాజ్ కుమార్, పి సాంబరాజు గౌడ్, ఏం రాజు గౌడ్, కే వెంకటేష్ గౌడ్, జె రమేష్ గౌడ్,పి పరమేశ్వర్ గౌడ్, ఆర్ జెందర్,పి రాజ్ కుమార్, వై రంజిత్ కుమార్, కారోబార్ శ్రీధర్, అంగన్వాడి టీచర్స్ సువర్ణ, విజయ, ఆశ వర్కర్స్ రమ, సిఏలు మమత, హాలియా, గ్రామ వివో గ్రూప్ సభ్యులు, గ్రామస్తులు గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులు నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలి : ఏవో

**శాయంపేట జూన్ 2 ప్రజా జ్యోతి :**
రైతులు నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని ఏవో గంగాజమున అన్నారు. సోమవారం సూరంపేట గ్రామంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం రైతులతో సమావేశాన్ని నిర్వహించి ప్రస్తుత వానాకాలంలో విత్తనాలు ఎరువులు పురుగుమందులు మరియు నీటి యాజమాన్యం తదితర అంశాలపై రైతులకు అవగాహనా కల్పించారు. ఇందులో భాగంగా రైతులు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయవలసిందిగా సూచించడమైనది, అధిక రసాయనాలు వాడడం వల్ల నేల నీరు గాలి కాలుష్యం తో పాటు మానవుని యొక్క ఆరోగ్యం కూడా పాడవుతుంది కనుక అధిక రసాయనాల జోలికి వెళ్లకుండా సేంద్రీయ పద్ధతిలో సహజసిద్ధమైన వ్యవసాయం చేసినట్లయితే ఆరోగ్యకరమైన పంటను మనము తీసుకోవడానికి వీలవుతుంది, అధిక రసాయనాలు వాడడం ద్వారా నేలలో చౌడు వచ్చే అవకాశం కూడా ఉన్నందున రసాయనలకు బదులుగా సేంద్రియ వ్యవసాయ పద్ధతిలోగనుక మనం వ్యవసాయాన్ని కొనసాగించినట్లయితే కొంతకాలానికి చౌడు దానంతట అదే తగ్గిపోయే అవకాశం ఉంటుందని తెలిపారు. బలమైన నేలలున్న దగ్గర పంట కూడా బలంగానే ఉంటుంది, అందువల్ల బలమైన మొక్కలు ఉండే అవకాశం ఉంది కనుక నాణ్యమైన దిగుబడిని సాధించే అవకాశం ఉందని సూచించారు. పురుగుమందుల పిచికారి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. పురుగుమందులు కూడా సిఫారసు మేరకే వాడాలని సూచించడం జరిగింది. బయోమందులను ఎట్టి పరిస్థితులలో వాడరాదని తెలిపారు .బయోమందులు వాడడం ద్వారా తాత్కాలికంగా మొక్క ఎదుగుదల కనపడినప్పటికిని తదుపరి పరిణామాలలో పురుగు ఉధృతి మరి ముఖ్యంగా రసం పీల్చే పురుగుల ఉధృతి పెరిగే అవకాశం ఉంది కాబట్టి పంటను కోల్పోయే అవకాశం ఉంది కాబట్టి బయో మందులను రైతులు ఎట్టి పరిస్థితులలో వాడకూడదని సూచించారు. ముఖ్యంగా



రైతులు మొక్కజొన్న మరియు వరి మేల్ ఫిమేల్ పద్ధతిలో పంట పండించడం జరుగుతున్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడం జరిగింది. సదరు కంపనీ దగ్గర తప్పనిసరిగా ప్రాపర్ అగ్రిమెంట్ అనేది తీసుకోవాలి. అలాంటి పరిస్థితులలో పొరపాటున ఏదైనా పంట నష్టం జరిగినప్పుడు లేదా దిగుబడులు తగ్గడం జరిగినప్పుడు కంపెనీవారి నుండి నష్టపరిహారం పొందడానికి అవకాశం ఉందిగనుక అగ్రిమెంటు తప్పనిసరిగా తీసుకోవాలి, డీలర్ల దగ్గర కూడా కచ్చితంగా లైసెన్స్ ఉన్న డీలర్ల దగ్గరనే విత్తనాలు కొనుగోలు చేయాలి, రసీదులను పట్టకాలమంతా కూడా భద్రపరచాలి, మరియు తప్పనిసరిగా రైతు తీసుకునే రసీదు మీద షాపు యజమాని సంతకం తో పాటు రైతు సంతకం కూడా ఉండేలాగా చూసుకోవాలి,తీసుకున్న రసీదులో విత్తనాలు ఎరువుల లేదా పురుగుమందుల పూర్తిస్థాయి సమాచారం ఉండేలాగా చూసుకోవాలి తగు జాగ్రత్తలు తీసుకోవాలి. మట్టి పరీక్షలు తప్పనిసరిగా చేసుకోవాలి, తద్వారా భూసార పరీక్షల ఫలితాలకు అనుగుణంగా మనము ఎరువులు వేసుకోవడానికి అవకాశం ఉంది గనుక రైతులు ఈ దిశగా దృష్టి సారించాలని సూచించడం జరిగింది. అనంతరం ప్రజ్వల్ సంస్థ వారు రైతుల కోసం తయారుచేసిన నవధాన్యాల మినీ కిట్స్ రైతులకు పంపిణీ చేయడం జరిగింది, నవధాన్యాల ద్వారా కలిగే ఉపయోగాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ రాజ్ కుమార్, ప్రజ్వల్ సంస్థ ఫీల్డ్ ఫెసిలిటేటర్ కల్పన మరియు రైతులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**పరకాల జూన్ 2 (ప్రజా జ్యోతి) :**
పరకాల మండలఎరువులు పురుగుమందులు మరియు విత్తనముల డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం సోమవారం పరకాల ఫర్టిలైజర్స్ మాజీ అధ్యక్షులు సూర్యదేవర సదానందం అధ్యక్షతన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వర్ణ గార్డెన్లో నిర్వహించడంజరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ వరంగల్ ఉమ్మడి జిల్లా ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ సీడ్స్



జిల్లా అధ్యక్షులు నాగూర్ల వెంకటేశ్వర్లు హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీ వంగా ఎన్ని కయిన అరుణ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సీడ్స్ ప్రొప్రైటర్ గండె వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శిగా నవత బ్రదర్స్ శివాజీ కోశాధికారిగా మల్లికార్జున ట్రేడర్స్ ఎర్ర లక్ష్మణ్ఎన్నికైన నూతన కమిటీ సభ్యులను సూర్యదేవర సదానందం ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది అనంతరం నూతన కమిటీని నాగూర్ల వెంకటేశ్వర్లు శాలువాలతో సత్కరించి బొకే అందించి నూతన కమిటీ సభ్యులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖులకి వ్యాపారస్తులకి నూతన కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.